# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 14, మార్చి 2024 16 పేజీలు


## కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం



2లో...

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు
- మంచి నీటికి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు
- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్
- గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో 142 కోట్లతో 355 అదనపు పడకల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్‌బాబు
- పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్

గోదావరిఖని,ప్రభాతవార్త : రాష్ట్రం లోని ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.





2లో..

# ఆందోళనలో మామిడి రైతులు

- తోటలపై ఆశలు వదులుకున్న రైతులు
- నేటికి రాలుతున్న పూత, కాత
- తేనే మంచు మంగుతో రాలుతున్న పూత కాత
- నాలుగు సార్లు మందులు పిచికారి చేసిన ఆగని పూత
- నేటికి 25 శాత మాత్రమే ఉన్న మామిడి కాత
- నాలుగు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టాల పాలు
- తోటల బ్యారానికి ఆసక్తి చూపని గుత్తేదారులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఎండనకా వాననకా అరుగాలం కష్టపడుతున్న రైతులు.. మామిడి పంట ఈ సంవత్సరమైన అధిక దిగుబడి వస్తదనే ఆశలు పెట్టుకోగా వాతావరణ పరిస్థితుల కారణంగా దిగుబడి వచ్చే పరిస్థితులు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాదని ఆవేదన చెందుతున్నారు. అంతే కాకుండా గుత్తేదారులు తోటలు గుత్త పట్టడానికి రాక పోవడం, గతంలో గుత్తకు తీసుకున్న వ్యాపారులు ఈ సంవత్సరం కూడ నష్ట పోయో పరిస్థితులు ఉన్నాయని కంట తడిపెడుతున్నారు.




# అణగారిన వర్గాల కోసం సంక్షేమ పథకాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం,సాధికారతా మంత్రిత్వ శాఖ ద్వారా బుధవారం ప్రధానమంత్రి సూరజ్ జాతీయ పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం దేశ వ్యాప్తంగా వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా బుధవారం రోజున ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన వారి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

2లో..

# తహాసిల్దార్ ఇంట్లో ఎసిబి సోదాలు



2లో..

- ఆదాయానికి మించి.. ఆస్తులు
- 20 కోట్ల విలువైన ఆస్తుల పత్రాలు.. డబ్బు దొరికినట్లు సమాచారం..?

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల తహసిల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న మరకాల రజని ఇంటిపై హైద్రాబాద్, కరీంనగర్‌కు చెందిన ఎసిబి ఉన్నతాధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి హన్మకొండలోని సుబేదారి కెఎల్ఎన్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న రజని, ఆమె బంధువులు, స్నేహితుల ఇండ్లలో ఏకకాలంలో ఎసిబి అధికారులు తనిఖీలు చేపట్టడం హన్మకొండ పట్టణంతో పాటు జమ్మికుంట, కరీంనగర్ జిల్లాలో సంచలనంగా మారింది.

# రాజకీయాల్లో బూతులకు కేరాఫ్ అడ్రస్ కేసిఆర్



2లో...

- రోడ్ల కోసమే రూ.5వేల కోట్ల నిధులు తీసుకొచ్చా
- రసమయిపై మాట్లాడి నా స్థాయిని తగ్గించుకోలేను
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

కరీంనగర్, ప్రభాతవార్త : రాజకీయాల్లో బూతులకు కేరాఫ్ అడ్రస్ కేసిఆర్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు.

## అణగారిన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమాన్ని కోసం అందరూ వీక్షించేలా ఐడివోసిలోని సమావేశ మందిరంలో ప్రత్యేక తెరను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. అంతకుముందు పలు రాష్ట్రాల్లో కేంద్ర పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో ప్రధాన మంత్రినేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా, అదనపు కలెక్టర్ దివాకర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శంకర్ హెంబ్రం, ఎల్డీఎం వెంకటరెడ్డి, డీఆర్డీఎ పిడి సంపత్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మినారాయణ, డిఎస్సీ డివో రాజ్‌కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా, జిల్లా అధికారులు, మున్సి పాలిటీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## రాజకీయాల్లో బూతులకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్

మొదటి పేజీ తరువాయి..



బుధవారం స్థానిక కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బండి సంజయ్ బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 10 ఏళ్ళ పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ పెద్ద అవినీతిపరుడని, కేంద్ర మంత్రిగా ఉంటూ సహారా, ఈఎస్ఐ కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి నిజాయతీపరుడిగా, బూతులు మాట్లాడలేదన్నట్లుగా చెప్పడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. మాజీ ఎంపీ వినోద్‌కుమార్ నిజాయతీపరుడని కేసీఆర్ సర్టిఫికేట్ ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే వాటిని దారి మళ్ళించిన ఘనత కేసీఆర్‌కే చెందుతుందన్నారు. ఆనాడు నిధుల దారి మళ్లింపు వినోద్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ హామీల అమలుపై ఎందుకు ప్రశ్నించలేదని, వాటి అమలుకు నిధులెందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రసమయి బాలకిషన్ తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందించి తన స్థాయిని దిగజార్చుకోలేనని పేర్కొన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, బీఆర్ఎస్‌కు అభ్యర్థులే కరువయ్యారని, ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారని అన్నారు. భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఒకే చెప్పిందే కేసీఆర్ అని, అఫ్‌ట్రాల్ 7 మండలాలు పోతే పోని, తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్ అని, పాత అంశాలతో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వినోద్‌కుమార్ నిజాయతీ పరుడైతే రూ.500ల కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై కేసీఆర్ నోరెందుకు మెదపలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూకబ్జాలు బాగోతం తెలిదా అని, నేడు వారి భూభాగోతాలు వెలుగులోకి రావడంతో ఆరుగురు కార్పొరేటర్‌ను జైలుకు పంపింది నిజం కాదా అని ప్రశ్నించారు. కేంద్రం స్మార్ట్ సిటీ కింద రూ.196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా రూ.196 కోట్లు ఆనాడు ఎందుకు విడుదల చేయాలేదని ప్రశ్నించారు. స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే నేనే కేంద్రానికి ఫిర్యాదు చేశానని అన్నారు. బండి సంజయ్ పక్కా లోకల్ .. నాకే మాట్లాడే హక్కుంది. .. పోటీ చేసే హక్కు ఉందని అన్నారు. రసమయి బాలిషన్ వ్యాఖ్యలపై మాట్లాడి నా స్థాయిని తగ్గించుకోలేనని, కేసీఆర్ కుటుంబాన్ని తూలనాడుతూ, బీఆర్ఎస్‌ను తిడుతూ రసమయి పాడిన పాటను నిన్నటి సభలో ప్లే చేస్తే బాగుండేదని, రసమయి రసలీలలు, అవినీతి, అక్రమాలపై మా పార్టీ నేతలు వివరాలు సేకరిస్తున్నారని దుయ్యబట్టారు.

## కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

గోదావరిఖని పట్టణంలోని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 142 కోట్ల వ్యయంతో అదనంగా 355 అదనపు పడకల భవన నిర్మాణం కోసం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. బుధవారం నాడు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని అదనపు పడకల భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు కలిసి భూమి పూజ చేసి నిర్వహించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 142 కోట్ల అంచనా వ్యయంతో 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ బుధవారం ప్రజాప్రభుత్వం శంకుస్థాపన చేసిందని, ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా ఈ భవన నిర్మాణాన్ని సకాలంలో నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన రెండు రోజులలో గ్యారంటీ పథకాల అమలు ప్రారంభించామని, 23 కోట్ల జీరో టికెట్స్ ఉచిత బస్సు ప్రయాణం క్రింద అందించామని అన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని జిల్లా కలెక్టర్ స్వతహాగా బస్సులో ప్రయాణించి పరిశీలించారని అన్నారు. మార్చి నెల నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకం ప్రారంభించామని, తెల్ల రేషన్ కార్డు దారులందరికీ జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కార్యక్రమం ప్రారంభించామని, 24 గంటల వ్యవధిలో గ్యాస్ సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్టిపిసి సంస్థలు సైతం స్థానిక యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ 142 కోట్ల సింగరేణి నిధులతో 5 అంతస్తులలో 355 పడకలతో ఆధునిక ఆసుపత్రి భవనిని నిర్మించి వైద్యకళాశాలకు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సదుపాయాలను రామగుండంలో అందే విధంగా ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఉన్న సదుపాయాలను మంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రామగుండం ఆస్పత్రికి ఆర్వోప్లాంట్, సిటి స్కాన్ మంజూరు చేశారని తెలిపారు. ఉరామగుండం లోని వైద్య కళాశాలకు అధునాతన ఆసుపత్రి ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని 142 కోట్లతో 355 అదనపు పడకల ఆసుపత్రి భవనం మంజూరు చేయడం జరిగిందని, దీనికి మరిన్ని నిధులు మంజూరు చేసి సూపర్ స్పెషాలిటీ వసతులు సైతం ఇక్కడి ప్రజలకు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మంచి వైద్యసదుపాయాలు అందాలనే ఉద్దేశంతో రామగుండం ఆసుపత్రికి నర్సులను ప్రభుత్వం కేటాయించిందని, ఆరోగ్యశ్రీ పరిమితిని సైతం ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో రూపొందించిన మంత్రి శ్రీధర్‌బాబు, వాటి అమలు లోనూ కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభించామని అన్నారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం మంత్రి ప్రత్యేకొంగా 100 కోట్ల నిధులు, అదేవిధంగా ప్రాంత అభివృద్ధి కోసం 30 కోట్ల నిధులను మంజూరు. స్కిల్ సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రామగుండం ఎత్తిపోతల పథకం చివరి పనులు పూర్తిచేస్తే 12 వేల ఎకరాల అయకట్టుకు సాగునీరు అందుతుందని, అదేవిధంగా పాలకుర ఎత్తిపోతల పథకాన్ని సైతం ప్రభుత్వం మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రామగుండం మేయర్ బంగి అనిల్‌కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, సింగరేణి ఆర్‌జిఎం 1 జీఎం చింతల శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేటర్లు, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పాతపెల్లి ఎల్లయ్య, కొలిపాక సుజాత, పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని, ముస్తాఫా, దాతు శ్రీనివాస్, ధులికట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఇంట్లో ఏసిబి సోదాలు

మొదటి పేజీ తరువాయి..

గత 10 సంవత్సరాలలో తహసిల్దార్ రజని పనిచేసిన మండలాలలో కొట్లాది రూపాయల ఆస్తులు సంపాదించారని, ఆమెపై రాష్ట్ర ఏసిబి ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. ఈ మేరకు ఆమెపై గత నాలుగు సంవత్సరాలుగా డేగా కన్నుతో నిఘా వేసిన ఏసిబి అధికార యంత్రాంగం పలుమార్లు పక్కా సమాచారంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి గురి పెట్టినప్పటికి రజని 5సార్లు ఏసిబి అధికారుల కనుసన్నల్లో నుంచి తప్పించుకునిపోయినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. తహసిల్దార్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని, వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధిలో పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించినట్లు తహసిల్దార్ రజనిపై ఆరోపణలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వ అధికారుల బదిలీలలో భాగంగా ఆగష్టు 3, 2023న రజని తహసిల్దార్‌గా జమ్మికుంటలో బాధ్యతలు స్వీకరించింది. ఏసిబి అధికారుల తనిఖీలలో ఆమె బంధువులు, స్నేహితులలో ఇండ్లలో విలువైన భూముల పత్రాలు, బ్యాంకు డిపాజిట్ల పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సంవత్సరాల తరబడి రజనిపై నిఘా వేసిన ఏసిబి అధికారులు ఎట్టకేలకు ఆమె ఆస్తులను చేజిక్కించుకున్నట్లు తెలుస్తుంది. బుధవారం సాయంత్రం వరకు వారి బంధువుల ఇండ్లలో సోదాలు కొనసాగుతున్నట్లు తెలిసింది. తహసిల్దార్ రజని ఇంట్లో 20 కోట్ల విలువ చేసే డబ్బు, బంగారు ఆభరణాలు లభించాయో ఏసిబి అధికారులు వెల్లడించారు. గడిచిన 8 మాసాల కాలంలో జమ్మికుంటలో ఆమె ఆధ్వర్యంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్లపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని జమ్మికుంట పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆందోళనలో మామిడి రైతులు

మొదటి పేజీ తరువాయి..

ఇక మామిడి రైతులు మామిడి సాగుపై పెట్టిన పెట్టుబడి వస్తదో రాదోనని తెచ్చిన అప్పులు ఎలా కట్టేదని రైతులు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 35 వేల ఎకరాలలో రైతులు మామిడి పంటను సాగు చేస్తున్నారు. కాగా ఈ సంవత్సరం ఏమైనదో తెలియదు కాని మొదటి నుండి వాతావరణం అనుకూలించడం లేదు. డిసెంబర్ మాసం చివరి నుండి మామిడి పూత పూస్తుంది. మొదట ఒక్కొక్క మామిడి చెట్టుకు లక్షలలో పూత పూచి కొంత రాలి పోయి, వేయిలలో పిందలు కాషి అవి కొన్ని రాలి పోయి, వందలలో కాయ చేతికి వస్తుంది. కాని ఈ సంవత్సరం డిసెంబర్‌లో మామిడి చెట్టుకు పూత వచ్చింది కాని తేనే మంచు, మంగు రావడం చేత పూత రాలడం మొదలు పెట్టింది. దీంతో రైతులు పూత నిలువడానికి మందులు పిచికారి చేసినారు. అయిన పూత నిలువడం లేదు. రైతులు మూడు నుండి నాలుగు సార్లు పూత ,మామిడి పిందె నిలువ దానికి మందులు పిచికారి చేసినారు అయిన పూత కాత ఆగడం లేదు. కొందరు రైతుల మందులు పిచికారి చేయక తోటలు వదిలి పెట్టుకుంటున్నారు. 1 ఎకర మందులు పిచకారి చేయాలంటే సూమారు 6 నుండి 8 వేల ఖర్చు వస్తుంది. చిన్న చిన్న కాయలపై మంగు ఉండడంతో నల్ల మరకలు మామిడి కాయపై ఉంటున్నాయి. ఇప్పుడు గుత్తేదారులు మామిడి తోటలు గుత్త పట్టడం లేదని కాని గతంలో తోటలు గుత్త పట్టిన గుత్తేదారులు యజమానికి మామిడి తోట డబ్బులు ఏలా ఇవ్వలో తెలియడం లేదని కన్నిరు మున్నిరౌతున్నారు. మామిడి తోటలపై దిగుబడి ఎక్కువగా వస్తుందని అనేక ఆశలు పెట్టుకున్నామని వచ్చిన డబ్బులతో తెచ్చిన అప్పులు తీర్చుదామనుకుంటే నేటికి మామిడి పూత కాత రాలుతుందని మామిడి పంట దిగుబడి ఆశలువదు లుకున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మామిడి రైతులను గుర్తించి పంటల నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**పూత, కాత రాలుతుంది 25 శాతం కాత మాత్రమే ఉన్నది..**

**నేరెల్ల భూమ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జగిత్యాల**

**ఇప్పటికే నా మామిడి తోటలో పూత కాత రాలుతుందని 3 సార్లు మందులు**

పిచికారి చేశామని వాతావరణ పరిస్థితుల కారణంగా మామిడి సైజు రావడం లేదని ఇప్పటికి 25 శాతం మాత్రమే మామిడి కాత నిలిచిందని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి మామిడి తోటలతో ఎలాంటి లాభం లేకుండా పోయిందని తీవ్రంగా నష్ట పోతున్నామని, తోటలు గుత్త పట్టడానికి గుత్తే దారులు వావడం లేదని పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

**ప్రభుత్వం మామిడి తోటలకు ఇన్సూరెన్స్ చేయాలి**

**హార్టికల్చర్ అధికారుల చొరవ తీసుకోవాలి**

**అల్లూరి మహేందర్ రెడ్డి**

**మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వేంపేట మం, మెట్‌పల్లి**

వాతావరణ పరిస్థితుల కారణంగా మామిడి పూత కాత రాలుతుంది. ఈ సంవత్సరం పంట తక్కువగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి, గుత్తేదారులు రావడంలేదు, దళారులతో రైతులు మోసపోయో పరిస్థితి ఉన్నదని కాబట్టి ప్రభుత్వం రైతులు నష్ట పోకుండా గుర్తించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. వైపరిత్యాల కారణంగా మామిడి పంట తీవ్రంగా నష్ట పోతున్నామని దీనికై హార్టికల్చర్ అధికారులు పత్యే చొరవ తీసుకోని మామిడి తోటలకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఇట్టి విషయాలను ప్రభుత్వానికి నివేదించాలని కోరారు.

**మామిడి పూత, కాత రాలుతుంది..**

**నాలుగు సంవత్సరాలనుండి ఇదే పరిస్థితులు..**

**తోటలను తొలగించాలని అనుకుంటున్నాం..**

**బొంగిరి సురేష్, రైతు జగిత్యాల**

మా మామిడి తోటలో డిసెంబర్ నుండి పూత పూస్తుందని పూత రాలడంతో ఇప్పటి వరకు నాలుగు సార్లు మందులు పిచికారి చేసినానని అయిన పూత కాత రాలుతుందన్నారు. ఒక సారి ఒక ఎకరాకు మందులు పిచికారి చేస్తే 6 నుండి 8 వేల కర్చు వస్తుందని అన్నారు. తోటలో ట్రాక్టర్‌తో దుక్కి దున్ని కర్చు పెట్టి నన్ని డబ్బులు కూడ వచ్చే పరిస్థితి లేదని అన్నారు. మార్చి మాసంలో మామిడి కాయ ఒక సైజు వచ్చి ఉండేదని కాని ఇప్పటికి పిందె సైజుమాత్రమే ఉన్నదన్నారు. గత నాలుగు సంవత్సరాలనుండి తీవ్రంగా నష్ట పోతున్నమని, మళ్లి మందులు పిచకాని చెద్దమని అను కుంటేకర్చు ఎక్కువ అవుతుందని తోటపై అశలు వదులు కున్నామని అన్నారు. తోటలను తొలగించి ఇతర పంటలు వేసుకుందామని ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు.

**ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు సరిగాలేవు..**

**పొలాల మధ్యన తోటలు ఉంటే కొంత అనుకున్న దిగుబడి రాదు**

**ప్రతాప్ సింగ్ ,జగిత్యాల జిల్లా హార్టికల్చర్ అధికారి**

ఈ సంవత్సరం వాతవరణ పరిస్థితులు కొంత వరకు సరిగాలేవని రాత్రిలో ఉష్ణోగతలు తగ్గి, పగటి వేళలో ఉష్ణోగతలు పెరుగడంతో పూత, కాత నిలువడం లేదని అన్నారు. లక్షలలో పూత వస్తుంది, వేలలో కాత కాస్తుంది, వందలలో మామిడి కాత నిలుస్తుంది అన్నారు.10 సంవత్సరాల చెట్టు కు 200 నుండి 250 కాయలు నిలుస్తాయని అన్నారు. ఈ సంవత్సరం తేనే మంచు మంగు కొంత వరకు ఉన్నదని కాని గత సంవత్సరం కంటే కాత కొంత మెరుగుగా ఉండవచ్చునని అన్నారు. మామిడి తోటలు ఒక సంవత్సరం కాత మంచిగా కాస్తే, మరో సంవత్సరం కాత తక్కువగా కాస్తుందని ఇది మామిడి తోటకు ఉండే లక్షణం అన్నారు. మామిడి తోటల చుట్టు వరి పోలాలు ఉండే కొంతవకు మామిడి తేనే మంచు వస్తుందని కొంత దిగుబడి తక్కువగా వస్తుందని అన్నార. ఇప్పటి నుండి కాత నిలిచే అవకాశాలు ఉంటాయని రైతులు మామిడి కాత రాదని రైతులు అధైర్య పడవద్దని అన్నారు.

## ఉమ్మడి జిల్లాల గ్రామీణస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో ఈనెల 15,16,17 తేదీల్లో ఉమ్మడి జిల్లాల గ్రామీణకబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ క్రీడల నిర్వాహకులు బొంగర్ల నాగరాజు, బొంగర్ల కిరణ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ-25వేలు,ద్వితీయ-20వేలు, తృతీయ-17వేలు, చతర్థుత-15వేల పాటు మరో నాల్గు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ము ఖ్యఅతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. అసక్తి గల క్రీడాకారులు తమ జట్లును నమోదు చేసుకునేందుకు సెల్: 9100 892058ను సంప్రదించాలన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ సిఐ నాగార్జున

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను బుధవారం మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు ఎదుట హాజపర్చారు. ముందుగా టూటౌన్ సిఐ నాగార్జున రౌడీషీటర్లకు కౌన్సి లింగ్ ఇచ్చి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే పిడియాక్ట్ నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందన్నారు.

## చీడపీడల నివారణలో ట్రైక్రోగ్రామా -రైతులకు అవగాహన కార్యక్రమం

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండూరు మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యార్థినీలు వరి పంటల్లో పురుగుల నివారణకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా జీవనియంత్రణ ప్రయోగశాలలో ఉత్పత్తి చేసే ట్రైకోగ్రామా కార్డులను విడుదల చేసి అనేక రకమైన పురుగులను సహజ సిద్ధంగానే నివరించవచ్చునని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుట్టపాక సౌమ్య, సభా బేగం, హుడా నిలోఫర్, షాలిని విశెట్టి, మద్దూరి హన్సిక రెడ్డి, రైతులు బొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో అత్యవసర సమావేశం

### -వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం

### -ఎజెండాలోని 41 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం

### -మహిళా సిబ్బందికి సన్మానం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వైస్ చైర్మన్ మాయ దశరధ, కమిషనర్ రామానుజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఎజెండాలో పొందుపరిచిన 41 అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామని అన్నారు. పలువురు వార్డు సభ్యులు సమావేశంలో వార్డుల సమస్యలపై సలహాలు, సూచనలు చేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సిబ్బందికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నమిలలో మృతురాలి కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నమిల గ్రామంలో ఊరటి మల్లమ్మ మరణించగా బుధవారం వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రాజారం సమీపంలో లిక్కర్ వ్యాన్ బోల్తా



మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండల పరిధిలో గల రాజారం విఆర్‌కె కాలేజ్ సమీపంలో బుధవారం సాయంత్రం లిక్కర్ బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్, క్లీనర్ స్వల్ప గాయాలకు గురైనట్లు తెలిసింది. కరీంనగర్ లిక్కర్ డిపో నుండి జగిత్యాల వైపు బయలుదేరిన లిక్కర్ వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడడం వల్ల సుమారు రెండు లక్షల పై గానే మద్యం బాటిళ్ళు ధ్వంసం అయినట్లు తెలిసింది. కాగా ఈ సంఘటన వల్ల కరీంనగర్ - జగిత్యాల ప్రధానమార్గంలో ట్రాఫిక్ స్తంభించడంతో మల్యాల పోలీసులు వెంటనే చేరుకుని నియంత్రించారు.

## కనపర్తిలో జింకను బంధించి ఫారెస్ట్ అధికారులకు అప్పగింత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో బుధవారం నాలుగు గంటల ప్రాంతంలో జింక గ్రామంలో కి రావడంతో గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి ల నేతృత్వంలో పట్టుకోవడానికి వెళితే పరుగెత్తుకుపోవడంతో గ్రామస్థుల ఉపాయంతో వల వేసి స్థానిక గ్రామపంచాయతీ కార్యక్రమంలో బంధించి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.

## విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదపూజ.. జిల్లా విద్యాధికారి



వీణవంక, ప్రభాత వార్త:

విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా ఉపాధ్యాయులు విద్యార్థులతో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారని జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని ఎలబాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులకు విద్యార్థుల చేత పాదపూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని, అంతేకాకుండా విద్యపై ఆసక్తితో ఉండి, తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత వృద్ధిలోకి వచ్చి మళ్ళీ కలుసుకోవాలని, పాదపూజకు పరిపూర్ణత తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజారెడ్డి, శోభారాణి, ఉపాధ్యాయులు పావణి, జయేందర్ రెడ్డి, వేణు, సతీష్ కుమార్, సత్యనారాయణ, రామస్వామితో గ్రామ యువత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీఅభయంజనేయస్వామి అలయ నిర్మాణ పనులు ప్రారంభం

### మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్-నాగలక్ష్మి ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ,మార్చి 13 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం వైజంక్షన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న 54 అడుగుల శ్రీఅభయంజనేయస్వామి దేవాలయం 2వ స్లాబ్ నిర్మాణ పనులకు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్-నాగలక్ష్మి దంపతులు బుధవారం పూజా కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి-అద్దంకి రవాహరి వెంట భారీ అంజనేయస్వామి విగ్రహం నిర్మించడం ప్రజల్లో భక్తిభావం పెంపొందించడం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), సంతోష్‌రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, వనం మదన్‌మోహన్, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, సైదిరెడ్డి, ఉబ్బపల్లి మధు, గోవింద్‌రెడ్డి, పత్తిపాటి నవాబ్, అమృతం సత్యం, రేపాల అంతయ్య, కునాల గోపాలకృష్ణ, రాయపూడి భవాని, అల్లాని రమేష్, అశోక్, గుండా నాగరాజు, బంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 7 గొర్రెలు మృతి

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండలం జగదేవ్‌పేట గ్రామంలో కుక్కల దాడిలో ఏడు గొర్రెలు మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన నాగుల గంగయ్య గొర్రెలను కాసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారి లాగే మంగళవారం సాయంత్రం మేతకు వెళ్లి వచ్చిన గొర్రెలను తోలగా, రాత్రి సమయంలో దొడ్డిలోకి (40) గొర్రెలను తోలగా, రాత్రి సమయంలో దొడ్డిలోకి ప్రవేశించిన కుక్కలు మందపై దాడి చేయగా, అందులో ఏడు గొర్రెలను చంపేశాయి. సుమారు 50 వేల రూపాయల నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోని నష్టపరిహారంను అందించాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

# కార్పోరేషన్లు ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ సంబురాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం 16కార్పోరేషన్‌లను ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కొంతం రాజం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత ్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షుడు నయీం, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి పొన ్నం తిరుపతిగౌడ్, నాయకులు నగునూరి గంగాధర్, సంగ లింగం, కిషన్‌గౌడ్, రహీం, దశగౌడ్, వెంకటేష్‌గౌడ్, నర్స య్య, మురళి, ఎల్లాగౌడ్‌లు పాల్గొన్నారు.



**ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో..**

వైద్య కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు గానూ వైద్యులందరి ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ఎన్నో సంవత్స రాల నుండి పోరాడినా గత ప్రభుత్వాలు వైద్య కార్పోరేషన్ ఏర్పాటును పట్టించుకోలేదన్నారు. వైద్య కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సీయం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాడి శ్రీనివాస్, చిటిమెల్లి రంజిత్, కంటాల భాస్కర్, కోటగిరి ప్రసాద్, జలేందర్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీలకు రామకృష్ణ కళాశాల విద్యార్థి ఎంపిక

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**



అంతర్ విశ్వ విద్యాలయాల క్రికెట్ పోటీలకు కోరుట్లలోని రామకృష్ణ కళాశాల విద్యార్థి నిమ్మల కళ్యాణ్ ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌లో శాతవాహన యూనివర్సిటీ తరుపున పోటీల్లో పాల్గొనడానికి రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బీకాం రెండవ సెమిస్టర్ చదువుతున్న నిమ్మల కళ్యాణ్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కరీంగనర్ శాతావాహన యూనివర్సిటీలో జరిగిన క్రికెట్ పోటీల్లో రాణించారు. క్రికెట్‌లో ప్రతిభ కనబర్చుతున్న కళ్యాణ్‌ను కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపల్లి హరిప్రియఅంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, పీడీ దయాత్రి శ్రీనివాస్, అధ్యాపక బృందం అభినందించారు.

## కోరుట్ల నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీఓ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా పార్టీల నాయకులకు పలు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బీజేపీ నాయకులు పీసరి నర్స య్య, పలు పార్టీ నాయకులు రషీద్‌ఖాన్, రాజగణేష్, ఎనుగందుల శ్రీనివాస్‌లతోపాటూ కోరుట్ల, మల్లాపూర్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం తహాశీల్దార్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



**రాయికల్, ప్రభాతవార్త**

భారత జాగృతి అధ్యక్షురాలు ఎమె ్మల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను మున్సిపల్ కమీషనర్ కౌన్సిలర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, గర్భిణీలకు పండ్లు, బ్రేడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల ్వకుంట్ల కవిత ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బర్కం మల్లేష్, సుతారి తిరుపతి, సాయికిరణ్, వెంకటేష్, సూర్యం, అమిత్, తేజ, వంశీ, రవితేజ, రాజేష్, రాంప్రసాద్, నవీన్

## రామాజీపేట్ గ్రామంలో జాతీయ పోషణ పక్షం

**రాయికల్, ప్రభాతవార్త**



జాతీయ పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రామాజీపేట్‌లోని పోషణ మాసం పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల, బాల్యరంభ విద్యపై అవగాహన కల్పించడంతో పాటూ పరిశుభ్రమైన ఆహార అలవాట్ల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. రక్తహీనత గురించి అవగాహన అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు జుంబర్తి జమున, నాగేల్లి రమాదేవి, బెజ్జంకి భాగ్యలక్ష్మి, మండల నిషిత, ఆయాలు లక్ష్మి, పల్లకి, లక్ష్మి పాల్గొన్నారు.

## అసభ్యకరంగా పోస్ట్ చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

**కథలాపూర్, ప్రభాతవార్త**



సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్ట్ చేసిన వారిపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశవత్రి వంశీలు వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లో ప్రజాపాలన చేసిన అభివృద్ధిని కొంత మంది బీఆర్‌ఎస్ నాయకులు జీర్ణి ంచుకోలేక సోషల్ మీడియా వేదిక ఇష్టానుసారంగా, అసభ్య పాదజాలంతో ఫేస్‌బుక్ పోస్టులు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రమేష్‌రావు తన ఫేస్‌బుక్‌లో కాంగ్రెస్‌పై ఇష్టానుసారగంగా పోస్టులు చేశారని, వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని ఎస్సై నవీన్‌కుమార్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ, తలారి మోహన్, కూన అశోక్, షేక్ గౌరామియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**

ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో ఎంపీ అరవింద్ సౌజన్యంతో మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌లోని 1నుండి 5వ తరగతి విద్యార్థులకు బ్యాగ్స్, టేబుల్‌మేట్స్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తుక్కారాంగౌడ్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ చిన్నపిల్లలు అంటే ఎంతో ఇష్టమన్నారు. మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, సర్పరాజ్‌పూర్, పైడిమడుగు, జోగిన్‌పల్లి, మాదాపూర్, చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట్, వెంకటాపూర్, సంగెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యను బట్టి విద్యార్థులందరికీ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యూత్, మండలాధ్యక్షుడు పంచిరి విజయ్‌కుమార్, నాయకులు ఆరె రాజం, శిరీష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**

మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు చందు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పలు గ్రామాల్లోని సంఘ నాయకులు పొడేటి ప్రసాద్‌గౌడ్, దీకొండ రాజనర్సయ్య, బొల్లిపల్లి శ్రీనివాస్, పెరుమాండ్ల సత్యనారాయణ, నారాయణగౌడ్, రాజేందర్‌గౌడ్, చంద్రమౌళి, వెంకట్‌గౌడ్, సురేష్, వెంకటేష్‌గౌడ్, రాజలింగంగౌడ్ ప్రశాంత్‌లు పాల్గొని పూజలు నిర వ్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌడ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షాస్వాములకు నిత్యాన్నదానం

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఈ నెల 14నుండి శ్రీఆంజనేయస్వామి మాలధారణ వేసుకున్న స్వాములకు 41రోజులు నిత్యాన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు 22వ వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార ్యక్రమాన్ని ప్రారంభిం చబోతున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఆంజనేయస్వామి దీక్షాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**బుగ్గారం,ప్రభాతవార్త :**

బుగ్గారం మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని మండలానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు 80,09,280 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని,ఈ విడుతలో చెక్కులు రాని వారికి తర్వాత విడుతలో అందజేస్తామని, ఎస్సారెస్పీలో నీటి మట్టం తక్కువగా ఉండటం వల్ల రైతులకు సాగునీరు అందించే విషయంలో కొంత సమస్య ఏర్పడడం జరుగుతుందని దాని గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బాధినేని రాజమణి,జెడ్పిటిసి బాధినేని రాజేంధర్,వైస్ ఎంపిపి సుసింధర్,మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్,తహశీల్దార్ మాజిద్,ఎంపిడివో శ్రీనివాస్,డిప్యూటీ మజీద్,ఎంపిడివో శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త
జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

## కళ్యాణలక్ష్మి పథకం పేదలకు వరం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్,ప్రభాతవార్త :**

కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు.మండలానికి చెందిన 94 మంది లబ్ధిదారులకు 94,10,904/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అడ్లూరి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయడం జరుగుతుందని,మిగితా చెక్కులు రాని లబ్ధిదారులకు వచ్చే విడుతలో అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్‌కు కెవైసి తప్పనిసరి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించారు.గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పొందాలనుకునే వారు ఖచ్చితంగా ఇ కెవైసి అనేది పూర్తి చేసి ఉండాలి.ఇ కెవైసి చేసుకోకుండా మండల పరిషత్ ఆఫీసుకు అధిక సంఖ్యలో లబ్ధిదారులు ప్రజా పాలన కేంద్రానికి వస్తున్నారు.గ్యాస్ పథకం లబ్ధిదారులు ముందుగా గ్యాస్ ఏజెన్సీల వద్ద ఇ కెవైసి చేయించుకున్న అనంతరం మండల పరిషత్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం ఇచ్చే సిలిండర్ సబ్సిడీ పథకానికి అర్హత పొందుతారని ఎంపిడివో రాంరెడ్డి తెలిపారు.

## జగిత్యాల జిల్లాలో నిజాయతీ చాటుకున్న జగిత్యాల డిపో మహిళా కండక్టర్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల డిపోకు చెందిన మహిళా కండక్టర్ షబానా బేగం విధులు నిర్వహిస్తున్న బస్‌లో దొరికిన బంగారు నగలను ప్రయాణికురాలికి తిరిగి అప్పగించి తన నిజాయితీ చాటుకున్నారు.రాయికల్-ఇటిక్యాల బస్సులో ప్రయాణిస్తున్న బిట్ల లక్ష్మి తన నర బంగారు పుస్తెలతాడును బస్సులో పోగొట్టుకున్నారు.అట్టి పుస్తెలతాడు సభానా బేగంకు దొరుకగా బస్ డిపోలో అందించి తన నిజాయితీ చాటుకున్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఆర్యవైశ్యుల చిరకాల కోరిక అని,కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యుల జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కట్కం బాస్కర్,ఎల్లంకి రమేష్,చాడ వెంకటరమణ,బొల్లం రమేష్,చిటిమల్ల సతీష్,చిటిమల్ల ప్రసాద్,వెలిచాల బుచ్చయ్య,పెంటయ్య,ఎర్ర మల్లేశం,ఎర్ర సంపత్,రాజశేఖర్ రాజు,శివ శీను,ఎర్ర శ్రీను,దొంతుల రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో సిఎం మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం



**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి రోజున క్యాబినేట్ సమావేశం నందు వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు జగిత్యాల పట్టణంలో వీరశైవ లింగాయత్ జగిత్యాల శాఖ వారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్,దామోదర్ రాజనర్సింహ,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్‌ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి పటాసులు పేల్చి రాష్ట్రమంత్రి వర్గానికి జగిత్యాల శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం



**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి క్షేత్రంలోని గోదావరి తీరాన గల శ్రీ పోతులూరి వీం బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.స్వామివారికి ఉదయం వేళలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివార్లను ప్రత్యేక పూలమాలతో అలంకరించి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కళ్యాణోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కుంబాల రవి ప్రసాద్,అధ్యక్షులు,దేవరకొండ గంగన్న,ప్రధాన అర్చకులు నరేష్‌శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీలకు చెందిన పాల్గొన్నారు.

## నూతన నియామకం



**ధర్మపురి,ప్రభాతవార్త :**

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా ధర్మపురికి చెందిన భీమనాతి శారదను నియమించినట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు.గత కొన్ని సంవత్సరాల నుండి శారద సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని,ఆమె సేవలను గుర్తించి ఇట్టి బాధ్యతలను అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు,కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఐసిడియస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో నిర్వహించారు.తల్లులకు పోషకాహారం రక్తహీనత,చిరుదాన్యాలు,తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు.తక్కువ ధరలో దొరికె ఎక్కువ పోషకాలు ఉండె ఆహార పదార్థాలు రాగులు,సజ్జలు,అరికెలు,పల్లీలు బెల్లం చిరు దాన్యాలు,గింజ దాన్యాలలో ఉండె పోషకాల గురించి తల్లులకు వివరించారు.తల్లులు రోజు ఆకు కూరలు,పండ్లు,పాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్ అశోక్,ప్రధానోపాధ్యాయురాలు సుజాత,అంగన్వాడీ టీచర్స్ పద్మ,లక్ష్మి గర్భవతులు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.



# గౌరవాన్ని కాపాడుకో..

## - మాజీ శాసనసభ్యునికి కాంగ్రెస్ నాయకుల సలహా



పాలకుర్తి, ప్రభాత వార్త:
రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ కు పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు తన గౌరవాన్ని కాపాడుకోవాలని సలహా ఇచ్చారు. బుధవారం బసంత్ నగర్ ప్రెస్‌క్లబ్ భవన్ లో కేశోరాం సిమెంట్ కర్మాగారం యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహార్ రెడ్డి మాట్లాడుతూ.... కోరుకంటి చందర్ తన గౌరవాన్ని తగ్గించుకునే విధంగా మాటా ్లడుతున్నాడని ఆరోపించారు. గెలిచిన మూడు నెలల్లోనే కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్ళేం దుకు మక్కాన్ సింగ్ ప్రయత్నిస్తున్నాడని ఆయన అన్నారు. అలాంటి నిజాయితీపరున్ని పట్టుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న కోరుకంటి చందర్ నియోజకవర్గానికి చేసిన పనులెంటో చెప్పాలని అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను విమర్శించే ముందు గోదావరిఖనిలో నీ గురించి జనాలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని అన్నారు. రకరకాల పేర్లు నీకు గోదావరిఖనిలో ఉన్నాయని, వ్యక్తిగతంగా కూడా నువ్వెంటో జనాలకు తెలుసునని అన్నారు. ఇకనైనా హుదాతనాన్ని కాపాడుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని మనోహార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, పాలకుర్తి మాజీ సర్పంచ్ కేశోరాం సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో పోషణ్ పఖ్వాడ కార్యక్రమం



జగిత్యాల టౌన్,ప్ర భాతవార్త :
మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోని పోషణ్ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.జానకి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోషన్ భీ-పడాయి భీ నినాదంతో ఈ సంవత్సరం మార్చి 9 నుండి 23 వరకు పోషణ్ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం గురించి తెలిపారు. ప్రతి రోజు మిల్లెట్స్ తీసుకోవడం వలన రక్తహీనత, ఐరన్, విటమిన్స్ లోపం ఏర్పడకుండా ఉంటామని మిల్లెట్స్ లోని రకాలు వాటిని తీసుకోనటంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పాఠశాలలోని పిల్లలకు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి.జానకి, అంగన్వాడీ టీచర్లు, రాజమణి, సునీత, జయప్రద, పద్మజ, జలజ, రాజమణి, పాఠశాలలో

## దేవాలయం హుండి దొంగతనం

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం లావుడితండా గ్రామంలో బుధవారం లింగబసవేశ్వరస్వామి దేవాలయంలో హుండితో పాటు సిసిటివి కెమెరా(డిబిఆర్) చోరికి గురైంది. హుండి ఎత్తుకెళ్లిన దొంగలు తాళం పగులకొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లారు. ఈ విషయం గుర్తించిన ఆలయ కమిటీ ప్రతినిధులు చం దు, శ్రీహరిలు మిర్యాలగూడ రూ రల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నల్లగొండ నుండి డాగ్‌స్క్వాడ్ బృందం ఫింగర్ ప్రింట్ నిపుణులు వచ్చి వేలిముద్రలు సేకరించగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మిర్యాలగూడ ఆర్డీఓగా శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త
మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ)గా జె.శ్రీనివాస్‌రావు నియమితులయ్యారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జరిగిన బదిలీలో భాగంగా డిసెంబర్ 2022 నుండి ఇప్పటి వరకు ఇక్కడ ఆర్డీఓగా పనిచేస్తున్న బి.చెన్నయ్య జగిత్యాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, అక్కడ డిప్యూటీ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న జె.శ్రీనివాస్‌రావు బదిలీపై మిర్యాలగూడ ఆర్డీఓగా వస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## డిసిపికి వినతిపత్రం అందజేసిన ఎంఆర్పిఎస్ నాయకులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన పూర్వ పరాల దర్యాప్తులు పరిశీలించి, వెంటనే పరిశీలించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ ఎం.రాజేష్ చంద్రను కలిసి వినతిపత్రం అందేశారు. జిల్లాలోని అన్ని మండలాలలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలని, ఈ మధ్యకాలంలో అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే నిందితులని అరెస్టు చేయకుండా జాప్యం జరుగుతుందని అలా కాకుండా వెంటనే నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కోళ్ల జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల పలువురి హర్షం

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల సామాజిక అభివృద్ధి కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల కార్పొరేషన్ పట్ల పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంఎంసి మాజీ డైరెక్టర్ గందె రాము, సంఘం నాయకులు వరుణ్, గుడిపాటి పాండురంగయ్య, నవీన్‌ల ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడకుండా వారి ఆర్థిక సామాజిక ఎదుగుదలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నదానికి కార్పొరేషన్ ఏర్పాటు నిద ర్శనమన్నారు. ఈ సం దర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో గుండా నాగరాజు, అర్జున్, తెడ్ల కిరణ్, రాయపూడి భవాని, పద్మ, బీడెళ్ల వెంకటేశ్వర్లు చల్లా నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.






## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసిపి కృష్ణ



ఓదెల, ప్రభాత వార్త:
పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ బుధవారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల వివరాలను అలాగే కేసుల వివరాలను తెలుసుకుని పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసిన వ్యక్తుల కేసుల వివరాలు సేకరించి వారికి న్యాయం జరిగేలా చూడాలని, అదే విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటి అవార్డుకు వెంకటస్వామి ఎంపిక



పెద్దపల్లి, ప్రభాత వార్త:
బెస్ట్ సర్వీస్ సొసైటి అవార్డుకు లిటరసీ అవేర్నెస్ జిల్లా కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి ఎంపిక అయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో వెంకటస్వామి ప్రజలకు మెరుగైన సేవలందించాలని రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతం తదితరులు పాల్గొన్నారు.

## కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

- ఆకుల స్వామి, వివేక్ పటేల్



పెద్దపల్లి, ప్రభాత వార్త:
మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి, వివేక్ పటేల్ తెలిపారు. జిల్లా కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.... కార్పొరేషన్ ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మురళి, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సహచర మంత్రులకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల సభ్యుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 15 సంవత్సరాల పోరాటం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కల సాకారమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజుల ముందే మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆకుల స్వామి, వివేక్ పటేల్ ధన్యవాదములు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల వార్త
సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

# అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందిచాలి

**- శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం**

**- డిఎస్పి చంద్రశేఖర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలో వార్డులలో అనుమానిత వ్యక్తులు తిరుతున్నట్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వార్డు ప్రజలకు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ సూచించారు. బుధవారం సుందరయ్య నగర్లో కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం డిఎస్పి చంద్రశేఖర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎస్పి అఖిల్ మహాజన్ అదేశాల మేరకు కమ్యూనిటి కాంటాక్ట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రత భావం సెన్స్ ఆప్ సెక్యూరీటి కల్పించడం గురించి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. నేర రహిత గ్రామలుగా చేయలనే ఎస్పి ఉద్దేశ్యంతోనే కార్యక్రమం నిర్వహించమని తెలిపారు. మాదక ద్రవ్యాలు గంజాయి వంటి మత్తు పదార్థలను పేలుడు పదార్థలను నివృతి చేయగల జాగిలల చే విసృత తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమతి పేపర్లు లేని సరైన నంబర్ ప్లేట్స్ లేని 52ద్విచక్ర వాహనాలు, 01 ఆటో సిజ్ చేయడం జరిగిందని అన్నారు. వాహనదారులు పత్రాలు పోలీస్ స్టేషన్లో చూపించి వాహనాలు తీసువేళ్ల



వచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరి వాహనాలు పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు రఘుపతి, సదన్కుమార్, పోలీస్ సిబ్బంది కేంద్రబలగాలు డిస్ట్రిక్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

జాతీయ పశురోగ నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటు వ్యాధీ సోకకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో పశువైద్యాధికారి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పశువులకు వ్యాధీ నివారణ టీకాలు వేశారు. గ్రామాలలో పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కావున మండలంలోని పాడి రైతులు వ్యాధీ సోకకుండా పశువులకు ముందుగానే టీకాలను వేయించుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కుల కవిత తిరుపతి, సిబ్బంది మాధవి, రజిత, రాజేందర్, శ్రీనివాస్, రాంరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

అనుపురంలో పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విట్టల్ సభా అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ.... క్రమశిక్షణ, వినయం, విధేయత జీవితంలో ఎంతో ఉపయోగపడుతాయని, మీరు ఇప్పుడు సమాజంలోకి వెళ్ళపోదురు కాబట్టి మంచి మార్కులు తెచ్చుకుని మీ జీవితాన్ని ఉన్నతంగా చర్చించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల అనుపురం ప్రధానోపాధ్యాయులు నవీన్, ఉపాధ్యాయులు కవిత దేవేందర్, మనువాడ శంకర్, పద్మ, లక్ష్మి, రజిత, రామ్ గోపాల్, లక్ష్మినారాయణ, హరిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని అలరించాయని సిఆర్పి సంతోష్ పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్లు ప్రారంభించిన ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు



ముత్తారం, ప్రభాత వార్త:

ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామ పంచాయతీ పరి ధీలో బుధవారం ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేసిన పలు సిసి రోడ్లను కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిళి, సీనియర్ నాయకులు అర్సం రవీందర్, దుండ్రా మధుకర్, ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూకలమర్రి ఉన్నత పాఠశాలకి 4 లక్షల మంజూరు

- ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏళ్ళుగా బాత్ రూం లు, పాఠశాల మరమ్మత్తులు కోసం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్ళగా సానుకూలంగా స్పందించి విద్యార్థుల కోసం నూతన బాత్ రూంల నిర్మాణం, మరమ్మత్తుల కోసం 4 లక్షలు మంజూరు చేశారు. దీనికి సహకరించిన ఎంపిటిసి బొడ్డు శంకరవ్వ, బొడ్డు రాములు, వకుళాభరణం శ్రీనివాస్, పాలకుర్తి పరుశురాములు, నాగుల మల్లయ్య గౌడ్, రోమాల దేవయ్య, పోతురి నర్సయ్య లతో ఉపాధ్యాయులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విద్యార్థుల భవిష్యత్ కోసం స్పందించి నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రధానోపాధ్యాయులు బుర సహానందం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పదవి తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

ముత్తారం, ప్రభాత వార్త:



ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు నాట్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడివో లలిత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థి దశలో పదవ తరగతి ముఖ్యమైందని, ఈ దశలో మంచి నడివడిక, పట్టుదలతో కష్టపడి చదివేతత్వం నిలబడుతుందని, భవిష్యత్తులో వీటి ఆధారంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి, లింగం శ్రీనివాస్, లక్ష్మణ్ కుమార్, బద్రి శ్రీనివాస్, స్రవంతి, మంజుల, ఖాజాబీ, పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణాన్నిప్రారంబించిన మాచర్ల అంజయ్య గౌడ్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండలంలోని రామకృష్ణా కాలనీ గ్రామంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంజూర్ చేసిన 5లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణపు పనులను కాంగ్రెస్ నాయకులు మాచర్ల అంజయ్య గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే సత్యనారాయణ ఆద్వర్యంలో అన్ని గ్రామాలుఅబివృద్ధి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, మల్లయ్య యాదవ్ భూపతియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి పాలాభిషేకం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ దేయ్యంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. 16 కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ క్యాబినేట్లో నిర్ణయంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పోన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్కు పట్టణ శాఖ అధ్వర్యంలో అంబెద్కర్ చౌరస్తాలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. 16 కార్పొరేషన్లుకు ఏర్పాటు చేయడంపై సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో క్యాబినేట్లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు,కరెంట్ ,సిలిండెర్ 500లకే ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలు, వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగాలు పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం నర్సయ్య, కాముని వనిత, మాజి పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మ్యాన ప్రసాద్, అకునూరి బాల్రాజు, కళ్యాన్, గౌతమ్, చంద్రకళ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తడక శ్రీనివాస్ కుటుంబాని పరామర్శించిన చాడ వెంకట్ రెడ్డి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని బివైనగర్ చెందిన తడుక శ్రీనివాస్ కుటుంబాన్ని సిపిఐ జాతియ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి బుధవారం పరమర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి అర్థిక సహాయంగా పదివేల రుపాయలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పంతం రవి, కడారి రాములు,

# అక్రమకట్టడాల యజమానులకు వణుకు పుట్టిస్తున్న హైకోర్టు ఉత్తర్వులు

**- గత పాలకవర్గంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు**

**- త్వరలో మరికొన్ని కట్టడాల కూల్చివేతకు రంగం సిద్ధం**

**మంథని - ప్రభాతవార్త** : మంథని మున్సిపాలిటిలో గత మున్సిపల్ చైర్‌పర్సన్ హయాంలో ఇష్టారీతిలో అడ్డగోలుగా అక్రమ కట్టడాలు వెలిశాయని పేర్కొంటు కొంతమంది ప్రజాప్రయోజనాల వాజ్యం హైకోర్టులో వేయటంతో విచారణ జరిపిన హైకోర్టు అక్రమ కట్టడాలను కూల్చివేయాలని పేర్కొంటూ మున్సిపల్ అధికారులకు ఉత్తర్వులు రావటంతో వారు అక్రమ కట్టడాలను కూల్చివేసే కార్యక్రమాన్ని చేపట్టడంతో మంథనిలో అక్రమ నిర్మాణదారుల్లో వణుకు పుట్టిస్తుంది. గత మున్సిపల్ చైర్‌పర్సన్ హాయంలో మున్సిపల్ స్థలాలను అనేక మంది అక్రమించుకుని భవంతులు నిర్మాణం చేసుకున్నారనే అనేక ఫిర్యాదు ఉన్నాయి. ప్రధాన రహాదారులతో పాటు జనావాసం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అక్రమంగా నిర్మాణాలు జరిగాయని ఫిర్యాదు దారులు పేర్కొన్నారు. హైకోర్టునుండి ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో మున్సిపల్ టాస్క్‌షోర్సు టీం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని కొన్ని భవనాలను టాస్ క్ఫోర్సు టీం కూల్చివేసింది. కాగా పట్టణంలో మరికొని న్ భవనాలు నిభందనలకు విరుద్ధంగా నిర్మించారని వాటిని కూడ త్వరలో కూల్చివేస్తామని టాస్క్‌ఫోర్సు అధికారులు మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ స్పష్టం చేయ టంతో అక్రమ కట్టడాలు చేపట్టిన వారిలో వణుకు పుడుతుంది. ఇదిలా ఉండగా అక్రమంగా ఇల్లు నిర్మాణం చేశారన పేర్కొంటూ మున్సిపల్ అధికారులు తమ ఇండ్లు కూల్చివేశారని పట్టణంలో అనేక మంది ఇల్లు అక్రమంగా నిబందనలకు విరుద్ధంగా నిర్మాణం చేశారని వాటినిసైతం కూల్చివేయాలని వారు డిమాండ్ చేశారు. గత పాలకవర్గంలో అనేక ఇండ్లకు పర్మిషన్ తీసుకుని ఇష్టారీతిలో నిర్మాణాలు చేశారని వీటిపైన మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టాలని పట్టణ ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.




**అక్రమ నిర్మాణాలు కూల్చివేతకు పరోక్ష కారణమైన కౌన్సిలర్లు ?**

మంథని మున్సిపల్ పరిధిలోని పలు ఇంటి నిర్మాణాలు మున్సిపల్ అధికారులు టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు కూల్చివేయటానికి పరోక్షంగా కొంతమంది కౌన్సిలర్లు కారణమైనారని కూల్చివేతకు గురైన ఇంటియజమానులు వాపోతున్నారు. తాము ఇంటి నిర్మాణ సమయంలో కొంతమంది కౌన్సిలర్లు తమను భయపెట్టి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని వారు బాహటంగా పేర్కొంటున్నారు. కొంతమంది కౌన్సిలర్లు తమకు డబ్బులు ఇస్తే మీరు నిబందనలను పాటించకున్నా ఏమి కాదని చెప్పటంతో ఇంటి నిర్మాణం చేసుకున్నామని తీరా హైకోర్టు ఆదేశాలంటూ తమ ఇంటిని కూల్చివేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వద్ద డబ్బులు తీసుకున్న కొంతమంది కౌన్సిలర్లు తమకు అండగా ఉంటామని చెప్పి తీరా సమయానికి ముఖం చాటేశారని వారు అంటున్నారు. ఆనాడు వారు డబ్బులు తీసుకోకుంటే తాము నిబంధనల మేరకే కట్టుకునే వారమని మున్సిపల్ అధిరారులు తమ ఇంటిని కూల్చివేతకు పరోక్షంగా కొంత మంది కౌన్సిలర్లే కారణమని వారు బాహటంగా ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం తమకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

# తహసిల్దార్ రజనిలకు అచ్చిరాని జమ్మికుంట

**నాడు మంకెన రజని... నేడు మరకాల రజని.. ఈ ప్రాంతానికి మాయని మచ్చలు**




**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ ప్రాంతంలో వ్యాపార కేంద్రాలైన హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలలో నాటి నుండి నేటి వరకు ఆర్డీవో కార్యాలయం మొదలుకుని, తహసిల్దార్ కార్యాలయాల వరకు హుజురాబాద్ డివిజన్‌లో ఆవినీతి ఆరోపణలతో తహసిల్దార్ కార్యాలయాలు మునిగితేలుతున్నాయి. 2016 జూలై 1వ తారీఖున ఆనాడు మంకెన రజని అనే తహసిల్దార్ జమ్మికుంట ప్రాంతంలో భూముల మార్పిడి సంఘటనలో కొట్లాది రూపాయలు ప్రజల నుండి కొల్లగొట్టిందని ఎసిబి అధికారులు పక్కా సమాచారంతో రజనిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని సస్పెండ్ చేసి, జైలుకు పంపారు. ఆ రోజుల్లో ఈ సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం రేపింది. ఖమ్మం జిల్లాకు చెందిన రజనికి కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం అచ్చిరాలేదని చెప్పాలి.. ఇప్పుడు జమ్మికుంట తహసిల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న మరకాల రజని అమ్మగారు జమ్మికుంట పాత మండలం పరిధిలోని బూజనూరు గ్రామం, అత్తగారు పర్కాల అయినప్పటికి హన్మకొండలో స్థిరపడ్డారు. జమ్మికుంటకు వచ్చి 8 మాసాల కావస్తున్నప్పటికి మరకాల రజనికి జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం అచ్చిరాలేదని చెప్పకతప్పదు.. ఉద్యోగ విధి నిర్వహణలో అనేక చోట్ల విధులు నిర్వర్తించినప్పటికి తహసిల్దార్ రజని జనగామ శాసనసభ్యులు పల్కల రాజేశ్వర్‌రెడ్డికి బంధువు కావడంతో ఆదాయం లభించే పెద్ద పెద్ద మండల కేంద్రాలలో ఆమె విధులు నిర్వర్తించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. 4సంవత్సరాల క్రితం హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా ఆర్ఐని ఎసిబి అధికారులు పట్టుకుని సస్పెండ్ చేసారు. 3సంవత్సరాల క్రితం ఇల్లందకుంట తహసిల్దార్‌ను లక్షరూపాయల నగదు రైతు నుండి తీసుకుంటుండగా ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకుని సస్పెండ్ చేసారు. వారం రోజుల క్రితం హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక తహసిల్దార్ కొట్లాది రూపాయల భూములను ధరణిలో గోల్‌మాల్ చేయడంతో నాలుగు రోజుల క్రితం ఆయన సస్పెండ్ చేసారు. ఇలాంటి





వరుస సంఘటనలతో హుజురాబాద్ డివిజన్‌లో రెవెన్యూ శాఖకు ఎం కీడు సోకిందని ప్రజలు అనేక ప్రభుత్వ శాఖల అధికారులు వాపోతున్నారు. ఒక్క జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో 2014 నుండి 2023డిసెంబర్ వరకు కాంగ్రెస్ ప్రభుత వ్వం చిత్తశుద్ధితో నిజానిర్ధారణ జరిపిస్తే.. వందల కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ అన్యాక్రాంతం అయ్యాయో..? తప్పుడు ధృవీకరణ పత్రాలు ఎక్కడ పుట్టించారో...? ఏ ఏ తహసిల్దార్‌ల సంతకాలు రెవెన్యూ సిబ్బంది ఫోర్జరీ చేసారో.. బట్టబయలు అవుతాయని జమ్మికుంట ప్రాంతానికి చెందిన గూడులేని... నీడలేని, నీరుపేద ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మార్చిన సంఘటనలు బయటకు రావాలని, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏదిఎమైనప్పటికి హుజురాబాద్ డివిజన్ పరిధిలో రెవెన్యూ శాఖకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అచ్చిరాకపోగా.. నాడు మంకెన రజనికి.. నేడు మరకాల రజనికి జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం అచ్చిరాలేదు గాక.. అచ్చిరాలేదు.. సంపన్న కుటుంబాలకు చెందిన తహసిల్దార్‌లు కావడంతో వారు కోరుకున్న మండలాలు.. ఆదాయం ఉన్న మండలాలలో ఉద్యోగాలు చేయడానికి మక్కువ చూపారు. జమ్మికుంట కేంద్రంగా తప్పిదాలు చేసినవారు ఈ ప్రాంత ప్రజల ముదు కనుమరిగైపోతు, ఈ ప్రాంతానికి మాయని మచ్చలుగా మిగిలిపోయారు.



## అదనపు కలెక్టర్ పర్స రాంబాబును స్వాగతించిన జగిత్యాల టిఎన్జీవోలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా భాధ్యతలు స్వీకరించిన పర్స రాంబాబును టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్,జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పర్స రాంబాబు మాట్లాడుతూ ఉద్యోగులందరు సమన్వయంతో పనిచేసి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి కృషి చేద్దామని పేర్కొన్నారు. టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీంధర్, రాజేశం, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, నర్సయ్య, అయూబ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కారు దిగిన ఎంపీటీసీ

**- మరికొందరూ ఆమె దారిలోనే**

**- మాజీ సర్పంచ్‌లు సైతం కాంగ్రెస్ అదిష్టానానికి టచ్‌లో**

**- కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వెంకట్రావుపేట ఎంపీటీసీ**

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఇతర పార్టీల నుంచి వలసలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామ ఎంపీటీసీ మంజుల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లింది. బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద ఎంపీటీసీగా గెలుపొందిన పల్లె మంజల మరి కొద్ది రోజులు పదవి కాలం ఉన్నప్పటికి, పార్టీలో ఉన్న నాయకత్వం, మరికొందరి విధానాలు నచ్చక పార్టీ విడుతున్నట్లు బహరింగానే వెల్లడించింది. దీంతో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరింది. అయితే కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించడంతో, మరి కొందరు కూడా మంజుల దారిలో నడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతు గెలుపొంది. ప్రస్తుతం మాజీలైనా సర్పంచ్‌లు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు,నాయకులకు పార్టీలో సముచితం స్థానం ఇవ్వడంతో పాటు,కొత్తగా పార్టీలోకి వచ్చేవారికి సైతం ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. అయితే మండలంలో కీలక పదవిలో ఉన్న వ్యక్తి సైతం కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ప్రయత్నాలు చేస్తే, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ వ్యక్తి రాకుండా అభ్యంతరం చెబుతున్నట్లు తెలిసింది. ఎందుకంటే పార్టీ కోసం ఇన్ని రోజులు కష్టపడి, ప్రభుత్వం రాగానే పదవుల కోసం, పదవులు పొందేందుకు వచ్చే వారి పై అధికార పార్టీ కార్యకర్తలు,నాయకులు అదిష్టానానికి తమ అభ్యంతరాలను ముందు ఉంచుతున్నారు.దీంతో పార్టీ అదిష్టానం కూడా కార్యకర్తలు,నాయకుల మనోభావలకు ఇబ్బందులు కాకుండా, వారి నిర్ణయం ప్రకారమే ముందుకు వెళ్లెందుకు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. అందుకే ఇతర పార్టీల నుంచి వలసలు వస్తున్నప్పటికి అచితూచీ పార్టీలోకి ఆహ్వానించేందుకు నిర్ణయం తీసకున్నట్లు సమాచారం.ఏది ఏమైనప్పటికి, బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు మరికొంతమంది ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిసింది.

**రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు**

# మంత్రి వర్గానికి కృతజ్ఞతలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 100 రోజుల్లోనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముస్కు రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని తహశీల్‌చౌరస్తాలో రెడ్డి జన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రెడ్డి జన సంక్షేమ సంఘం జగిత్యాల ప్రధాన కార్యదర్శి ముస్కు రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు.సంఘ నాయకులతో ర్యాలీగా వెళ్లి,రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయకులు బండ భాస్కర్‌రెడ్డి,రాంగోపాల్‌రెడ్డి,రవీంధర్‌రెడ్డి,అమర్నాథ్‌రెడ్డి,మాట్లాడుతూ మా ప్రభుత్వం వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టి,వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మల్లారెడ్డి, చిన్నారెడ్డి, గంగారెడ్డి, రాజేంధర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచందర్‌రెడ్డి, రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, గంగారెడ్డి,కిరణ్‌రెడ్డి,రజిత,విజయలక్ష్మి,శోభారాణి,సంఘ నాయకులు పాల్గొన్నారు.



# పెటిక కుల కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి పొన్నం చిత్రపటానికి పాలాభిషేకం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** పెరుక కుల కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెరిక బాంధవుల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, పెరుకకుల కార్పొరేషన్ సాధన సమితి అధ్యక్షులు ముత్తినేని వీరయ్యకి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ పెరిక కుల బాంధువుల చేత నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పెటిక సంఘం మాజీ అధ్యక్షులు కర్రె సురేందర్, కార్పొరేషన్ సాధన సమితి కో కన్వీనర్ ఎర్రంశెట్టి మునిందర్, పెటిక సంఘం జిల్లా నాయకులు చిరంచట్టి ప్రభాకర్, శ్రీరామ్ భద్రయ్య, అశోక్, శేఖర్, నాయకులు రంగన్న, శ్రీనివాస్, గంగాధర్ రాజేష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఇరు పార్టీల నినాదాలు, స్వల్ప వాగ్వాదం



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో బుధవారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ కావల్సిన కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఇతర కార్యక్రమాలు అనివార్య కారణాల వలన మంత్రి రాకపోవడం వలన వాయిదా వేయకుండా మండల పరిషత్ ఆవరణంలో పలు అభివృద్ధి పనుల శిలాఫలకాల ప్రారంభోత్సవం, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ యధావిధిగా జరిగింది. ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు గాను సుమారు 40లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈసభా కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇరు పార్టీలు తమ తమ నాయకుల గురించిన నినాదాలు, చేసిన అభివృద్ధి, చేయబోవు అభివృద్ధి పనుల గురించి కూడా నాయకులు చెప్పుకునే సందర్భంలో స్వల్ప వాగ్వాదానికి దిగారు. ఒక దశలో పోలీసులు కూడా రంగప్రవేశం చేశారు. ఈ తతంగం అంతా గమనిస్తున్న కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు ఒకింత అసహనానికి గురైయ్యారు. వేదిక మీద ఎంపిపి, జడ్పీటీసీ మాట్లాడిన మాటలను విన్న అధికారులు ఇద్దరిని సముదాయించే ప్రయత్నం చేశారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆరు గ్యారంటీల అమలు కచ్చితంగా చేసి తీరుతామని, తమ ప్రభుత్వం పూర్తిగా ప్రజాభీష్టంతో ఏర్పడిన ప్రభుత్వమని జడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ కే మహేశ్వర్, తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపిడీఓ బాసం మధుసూదన్, ఎంపిటీసీలు పెసరి జమున, మెడబోయిన తిరుపతి, మిట్టపల్లి మల్లేశం, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గానికి కృతజ్ఞతలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తాలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. సంఘం నాయకులతో ర్యాలీగా వెళ్లి మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వొడ్నాల రాజశేఖర్,హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ మా ప్రభుత్వం వస్తే మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి వంద రోజుల్లోనే కార్పొరేషన్ సహకరించిన మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారి రాజ్‌కుమార్,దీటి అంజయ్యపటేల్, వొడ్నాల రాజశేఖర్,హరి అశోక్‌కుమార్,చిట్ల అంజన్న, ఆడప గంగన్న, అంగలి రాజన్న,సిరిపురం రాజేశం,చిట్ల రవి,ముసిపట్ల లక్ష్మినారాయణ, ఆకుల నాగరాజు,బండారి విజయ్,తోట నరేష్,గోపు రాజేష్,జంగిలి చంద్రమౌళి, గంగం జలజ,జంగిలి రవికుమార్,ఆదుముల్ల నరేంధర్,బాస మహేష్, ముస్కె శ్రీనివాస్,జంగిలి ధర్మేంధర్,చెవుల గంగన్న, పిట్ట రాజన్న,మంగి రవి,వొడ్నాల జగన్,జంగిలి రామానందం, దొనకంటి కిరణ్, వరుద శ్రీనివాస్,సిద్ది దశరథం,తిరుపురం సాయికృష్ణ, బలిజపెల్లి భూమన్న, కడారి రాజేంధర్,తంగేళ్ల రమేష్, దేవేంధర్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన పారమిత పదవ తరగతి

# విద్యార్థుల వీడ్కోలు సంబరాలు





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్మృతి సంగ్రహ(వీడ్కోలు) సంబరాలు ఆనందంగా అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకులను పారిమత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో ఏ విధంగా సమాజంలో ప్రత్యేక స్థానం ఏర్పరుచుకోవాలో తెలిపారు. సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇక ముందు మెదిలే తీరులో పారిమత పాఠశాల క్రమశిక్షణ ప్రతిబింబించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేష్, అనుకర్‌రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# ఉపాధిహామి సామాజిక తనిఖీ ప్రజా వేదిక

## పెనాల్టీ రూ. 8వేలు, రికవరీ రూ. 14399కి ఆదేశాలు




**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉపాధి హామి పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. 1-4-2022 నుండి 1-4-2023 వరకు ఉపాధిహామి పథకం ద్వారా జరిగిన 430 పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. కూలీల వేతనాలకు రూ 4,75,54,791, సామాగ్రి కింద 43,61,948, మొత్తం రూ. 5,19,16,739లపై తనిఖీ నిర్వహించారు. మాస్టర్ నమోదులో జరిగిన పొరపాటుకు రూ. 8వేలు జరిమాన, రూ. 14,399 రికవరీకి ఆదేశాలు జారిచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, డీఆర్‌డీఓ పి. శేషాద్రి, డీవిఓ రామారావు, ఎంపీడీఓ రాజేందర్ అంబుడ్‌సన్ రాకేష్, క్వాలిటీ కంట్రోల్ అధికారి నవీణ్, ఎస్ఆర్‌పీ మొగిలోజి సాంబశివచారి, ఏపీఓ అరుణ, విఆర్‌పీలు ప్రమోద్, కైలాష్, వెంకటేష్‌లతో పాటు ఉపాధిహామి ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయానికి ప్రభుత్వ విప్ భూమిపూజ



**చందుర్తి: ప్రభాతవార్త:** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ భూమిపూజ నిర్వహించారు. స్థానిక ముదిరాజ్ సంఘం సభ్యులు ఐక్యంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తనవంతు సహాయ సహకారాలు అందించారు. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ముదిరాజ్ సంఘ సభ్యులను ఆది శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, నాయకులు అంబిరి నరుష్, పట్టల రవీందర్, అంజయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో జైలు శిక్ష

**చందుర్తి, ప్రభాతవార్త:** హత్యాయత్నం కేసులో చందుర్తి మండల కేంద్రానికి చెందిన బుర్ర నాంపల్లికి జైలు శిక్ష విధిస్తూ బుధవారం వేములవాడ సబ్ జడ్జీ రవీందర్ తీర్పునిచ్చారు. మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజరాంపై ఇదే గ్రామానికి చెందిన అతని సోదరుడు బుర్ర నాంపల్లి 2016 ఆగస్టు 23న కమ్మ కత్తితో ఆత్యాయత్నానికి పాల్పడాడు. బుర్ర రాజారాంపై జరిగిన హత్యాయత్నంపై అప్పటి ఎస్సై కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసి నాంపల్లిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి చందుర్తి ఎస్సై శివకేశవులు నిందితులపై చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును అడిషనల్ పీపీ గడ్డం లక్ష్మణ్ బాధితుల పక్షాన కేసు వాదించారు. సాక్షులను కోర్టు కానిస్టేబుల్ తిరుపతి, సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్ కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో నిందితుడు బుర్ర నాంపల్లికి రూ. 2వేల జరిమాన, ఒక సంవత్సరం కారాగార శిక్ష విధిస్తూ జడ్జీ రవీందర్ తీర్పునిచ్చారు. కేసును చేదించి శిక్ష పడేలా చేసిన పోలీస్ సిబ్బందిని సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించినట్లు చందుర్తి ఎస్సై సీహెచ్. శ్రీకాంత్ తెలిపారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆర్యవైశ్యులు ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ గురించి చాలాసార్లు గత ప్రభుత్వాలకు ఎన్నో వినతి పత్రాలు అందించడం జరిగిందని, అయినప్పటికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు నోచుకోలేద న్నారు. కానీ సిఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు గురించి స్పష్టమైన హామీ ఇచ్చిన సందర్భంగా బుధవారం జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చందా రాజు, జమ్మికుంట ఆర్యవైశ్య మహా సభ పట్టణ అధ్యక్షుడు కెఆర్‌వి నర్సయ్య మాట్లా డుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు చేసిన పోరాటం ఫలితంగా సిఎం రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతి తెలియజేయడంతో ఆర్యవైశ్యుల్లో ఉన్నటువంటి పేద ఆర్యవైశ్యులకు ఎంతో ఉపయోగపడు తుందని, వారి యొక్క ఆర్థిక అభివృద్ధికి ఈ కార్పొరేషన్ చాలా సహాయపడుతుందని, ఈ కార్పొరేషన్ ద్వారా పేద ఆర్యవైశ్యులందరూ ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైస్ మిల్లర్ అధ్యక్షుడు బచ్చు భాస్కర్, ఆర్యవైశ్య మహాసభ మండల మాజీ అధ్యక్షుడు గుండా తిరుపతి,



ఆర్యవైశ్య మహాసభ పట్టణ మాజీ అధ్యక్షుడు అయిత మహేష్, సభ్యులు గాందె ప్రవీణ్ కుమార్, యాంసాని రమేష్, మంచాల రాంబాబు, దొడ్డ శ్యామ్, ఆకుల నరేష్, గంప సురేందర్, చిట్టుమల్ల శ్రీమన్నారాయణ, రామిని మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన రహదారిని పునరుద్దరించాలని మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు వరద కాలువ పక్కనుండి 12 ఫీట్ల రహదారి కబ్జాకు గురైందని కబ్జాకు గురైనా రహదారిని పునరుద్దరించాలని బుధవారం జమ్మికుంట కమీషనర్ ఎండి. ఆయాజ్ కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. గతంలో జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ కి ఈ విషయంపై విన్నవించగా వారు కబ్జా చేసినటువంటి రహదారి క్లియర్ చేయడం జరిగిందన్నారు. అయితే ఈ మధ్య మళ్ళీ భూ యజమాని పురం శంకర్, పురం వైకుంఠం తిరిగి మరల రహదారికి అడ్డంగా గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై మళ్ళీ బుధవారం 8వ వార్డు ప్రజలతో కలిసి కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ కి కలిసి అట్టి నిర్మాణాన్ని ఆపి రహదారిని పునరుద్దరించాలని భూ యజమానిపై ఫిర్యాదు చేశారు. ఈ విషయమై స్పందించిన కమీషనర్ అక్రమంగా నిర్మాణం చేస్తున్న గోడను తక్షణమే ముందస్తుగా కూల్చివేసి విచారణ చేపట్టాలని, క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పట్టణ నాయకులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, ఎండి సలీం, యగ్గని శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర, 8వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలో బుధవారం శాలివాహన ఆడపడుచు కవయిత్రి స్వర్గీయ మొల్లమాంబ జయంతి మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాలివాహన కులస్తులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి నవీన్, గణపతి, రంజిత్, మండల సంఘం అధ్యక్షులు ఆవునూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి కొలిసెట్టి మొండయ్య, కోశాధికారి మందారపు నరేష్, వివిధ గ్రామాల కుమ్మరి సంఘం నేతలు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యావాదాలు : రాష్ట్ర సీనియర్ నాయకులు తుమ్మేటి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కులంలో కూడా పేదవారు ఉంటారని గుర్తించి, వారి కోసం ప్రత్యేక కార్పోరేషన్ చైర్మన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇట్టి రెడ్డి కార్పోరేషన్‌కు సుమారు 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేసారు. రెడ్డి కార్పోరేషన్‌తో పాటు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం 16 కులాలకు సంబంధించిన వివిధ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులతో పాటు రాష్ట్ర క్యాబినెట్ మం త్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు పోతున్నదని అని ఆయన తెలిపారు.

## జమ్మికుంటలో ఆగిన దాణాపూర్ ఎక్స్‌ప్రెస్.. బిజెపి శ్రేణుల సంబరాలు

జమ్మికుంట, ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న చిరకాల వాంఛ నెరవేరిందని సికింద్రాబాద్ – దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు (12791/92) జమ్మికుంటలో ఆగడం సంతోషకమరి, జమ్మికుంటలో రైలు హోల్టింగ్ తో రైల్వే ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ బుధవారం జమ్మికుంట రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ కావడంతో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రతిరోజు సికింద్రాబాద్ నుండి బయలుదేరి దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ ఖాజీపేట మీదుగా జమ్మికుంట చేరుకోనుందని, ఇక్కడి నుండి పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బళ్ళార్షా, చంద్రాపూర్, నాగపూర్ మీదుగా జబల్‌పూర్, సాత్నా, వారణాసి(కాశీ) బక్సర్ మీదుగా 5 రాష్ట్రాలు ప్రయాణించి దాణాపూర్ చేరుకుంటుందని అన్నారు. జమ్మికుంటతో కలిసి మొత్తం 30 స్టేషన్లలో ఈ రైలు ఆగుతుందని అన్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ తో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాశీ వెళ్ళాలనుకునే ప్రయాణికులకు, వర్తక వ్యాపారులకు దాణాపూర్ ఎక్స్‌ప్రెస్ ఎంతో ఉపయోగపడనుందని, ముఖ్యంగా రైల్వే ప్రయాణికుల విలువైన సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. రైల్వే హాల్టింగ్ కోసం కృషి చేసి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు, రైల్వే మంత్రి అశ్విన్ కుమార్, ప్రధాని మోదీకి బిజెపి పక్షాన ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, తిరుపతి శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు, సింగిరెడ్డి తిరుపతి రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## నర్సరీలను సందర్శించిన డిఆర్‌డివో నాగ పద్మజ



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో డిఆర్‌డివో నాగ పద్మజ, ఎంపిడివో బాబు లు నర్సరీలను సందర్శించారు. గురువారం మొదటగా అంబాల గ్రామంలోని నర్సరీని సందర్శించారు. ఇక్కడ జామియిల్, సన్ ఫ్లవర్, పచ్చ తగేడు, పచ్చ గన్నేరు, మారేడు, జామ, నిమ్మ, మునగ, చింత, మల్లె, మందార, గులాబీ వంటి 9000 మొక్కలను పెంచుతున్నట్లు ఎంపిడివో బాబు తెలిపారు. గ్రామాల్లో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని డిఆర్‌డివో నాగ పద్మజ అన్నారు. నర్సరీలో ఏయే మొక్కలు పెంచుతున్నారో పరిశీలించారు. మొక్కలకు ఎప్పటికప్పుడు నీళ్ళు పోస్తూ ఏపుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వందరోజుల పని జరిగే ప్రదేశంలో సౌకర్యాలు కల్పించి కనీస కూలి పడే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల పట్ల అలసత్వం వహించరాదని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద పని చేసిన కూలీలకు జనవరి వరకు డబ్బులు పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో నాగపద్మజ, ఎంపిడివో బాబు, ఏపివో రమేష్, కమలాపూర్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల కల నెరవేరింది : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొనగంటి

జమ్మికుంట, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో మున్నూరు కాపు కల నెరవేరిందని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొనగంటి మల్లయ్య అన్నారు. బుధవారం స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో మున్నూరు కాపు జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, మున్నూరు కాపు జిల్లా నాయకులు ఆకుల రాజేందర్ లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు పోరాటాలు, ఆందోళనలు, పాదయాత్రలు, వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికి ఆ కళ నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్పొరేషన్ ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డికి, పోరాటం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యకు, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ కు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి విజయ లక్ష్మి, పొనగంటి సారంగం, నాయకులు పొనగంటి రవి కుమార్, ఆకుల నారాయణ, పొనగంటి శ్రీధర్, సతీష్, ఏబూసి ఓదెలు, రంజిత్, సంపత్, విష్ణు, మేడిపల్లి మొగిళి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

# ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



**మెటుపల్లి, మార్చి13, ప్రభాతవార్త:-** మెట్‌పల్లి పట్టణంతో పాటు మండలంలోని జగ్గా సాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుల్ల జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. తదనంతరం మెట్‌పల్లి ఎంపిపి మారు సాయిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాకూరి వెంకటేష్, బద్దం రాజేష్, బొల్లె గంగనర్సయ్య, బొల్లెసాగర్, పాఠశాల అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణి



**మెటుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:-**
నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవతో సిఎస్ఆర్ కార్యక్రమం క్రింద ఐఐటి కాన్పూర్ వారిచే అభివృద్ధి చేయబడ్డ ఎడ్యూకేషనల్ డేక్సులతో కూడిన స్కూల్ బ్యాగులను మెటుపల్లి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు బుధవారం పంపిణీ చేశామని బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు సుమారు 998 భ్యాగులను పంపిణీ చేసినట్లు భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ స్కూళ్లను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశారని ముందు ముందు కూడా ప్రతి స్కూల్లలో అన్ని రకాల వసతుల కల్పన కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్ ఎంపీటీసీ భోగ వందన గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ విద్యార్థులకు బ్యాగులు అందజేత



**మల్లాపూర్, మార్చి 13, ప్రభాతవార్త:-**
ఈ రోజు మల్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిజామాబాద్ ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ గారి ప్రత్యేక బొరవతో ఓఎన్‌జిసి ద్వారా సిఎస్ఆర్ కార్యక్రమం కింద ఐఐటి కాన్పూర్ వారిచే అభివృద్ధి చేయబడ్డ ఎడ్యుకేషనల్ డెస్కులతో కూడిన స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది మల్లాపూర్ 185 చిట్టాపూర్ 125 గుండపల్లి 126 ముత్యంపేట్ 37 రాఘవపేట 112 వాల్గొండ 77 ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల జిల్లా మహిళా కార్యదర్శి ఎర్ర లక్ష్మి బిజెపి సీనియర్ నాయకులు ముత్యాల చంద్రశేకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షునిగా రాజశేఖర్



**ఇబ్రహీంపట్నం, మార్చి 13, ప్రభాతవార్త:-**
అఖిల భారత యాదవ సహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అయిలబోయిన రమేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన రెబ్బటి రాజశేఖర్ యాదవ్‌ను జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం రాజశేఖర్‌ను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మద్దతు తెలిపి ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన రాష్ట్ర కార్యవర్గానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమార్ మల్లేష్ యాదవ్‌కు మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మ వార్షికోత్సవ వేడుకలు

**మెటుపల్లి, మార్చి13, ప్రభాతవార్త:-**
మెటుపల్లి శివారులోని పోలేరమ్మ ఆలయం వార్షికోత్సవ వేడుకలు స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని అమ్మవారికి స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, వైష్ణవి దంపతులచే ఆలయ ప్రధానార్చకుడు శ్రీ రామోజి కృష్ణమోహనాచార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేయించారు. భక్తి శ్రద్ధలతో బెల్లంతో తయారుచేసిన నైవేద్యాలను సమర్పించినంతరం బలిహారం తదితర కార్యక్రమాలను చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు స్వర్ణకార సంఘం తరుపున అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దురిశెట్టి నటరాజ్, ఉపాధ్యక్షులు ఇందూరి గిరిధర్, కోశాధికారి నాంపల్లి సంజీవ్, నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, ఇల్లెందుల శ్రీనివాస్, తొగిటి భూమయ్య, ఇల్లెందుల శ్రీధర్, నాంపల్లి మారుతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆవులను తరలిస్తున్న వ్యాను పట్టుకున్న పోలీసులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 13, ప్రభాతవార్త:-**
ఎలాంటి అనుమతులు లేకుండా ఆవులను తరలిస్తున్న వ్యాన్‌ను పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గండి హనుమాన్ చెక్ పోస్ట్ వద్ద బుదవారం ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనఖీ చేస్తుండగా టీఎస్20టి6283 నెంబర్ గడల డీసీఎం వాహనంలో జగిత్యాల నుంచి నిజామాబాద్ వెలుతుండగా వాహనం ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు 39 ఆవులను తరలిస్తుండగా పట్టుకొని గోవుల సంరక్షణ నిమత్తం జగిత్యాల జిల్లా తాటిపల్లి గ్రామంలో గతల సురభి గోసాలకుక పంపించి ఆవులను తరలిస్తున్న మహారాష్ట్రకు చెందిన యజమాని షేక్ సల్మాన్, ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన వ్యాన్ డ్రైవర్ పటాన్ సమీర్ ఖాన్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

రెడ్డి కార్పొరేషన్ పోరాట సమితి నాయకులు బద్దం
-శ్రీనివాస్‌రెడ్డి



**ప్రభాతవార్త, మల్లాపూర్:-**
రెడ్డి హక్కుల కోసం, రెడ్డి కార్పొరేషన్ కోసం గత తొమ్మిదేళ్లుగా చేస్తున్న పోరాటాన్ని గుర్తించి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుతా ్వనికి రెడ్డి సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి కార్పొరేషన్ సాధనలో ఎన్నో సార్లు ఆరెస్టులు, నిర్బంధనలు ఎదుర్కొన్నామని అవన్ని పోరాటాలకి ఈ రోజు ఫలితం అని గత ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో ప్రకటించి కూడా గెలిచాక ఏర్పాటు చేయకుండా రెడ్లని మోసం చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 100రోజుల లోపే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వపనితీరుకి నిదర్శనం అని కొనియాడారు. పేదరెడ్లు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని కార్పొరేషన్‌తో పేద రెడ్లకి ప్రభుత్వ భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని కార్పొరేషన్ ఏర్పాటుకి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రభుత్వ పెద్దలకి సహకరించిన ఎమ్మెల్యేలకి నాటి నుండి కార్పొరేషన్ సాదనలో పోరాడిన అన్ని రెడ్డి సంఘాలకి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## చోరి కేసుల్లో ఇరువురి ఆరెస్ట్



**మెటుపల్లి, మార్చి13, ప్రభాతవార్త:-**
మెటుపల్లి పట్టణంలో పలు దొంగతనాలకు పాల్పడిన ఇరువురిని ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ చిరంజీవి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మెటుపల్లి సిఐ నవీన్ ఆధ్వర్యంలో వివరాలు వెల్లడించారు. మెటుపల్లిలో ద్విచక్ర వాహనాల దొంగతనంకేసులో సచీన్ రాందాస్‌ను పట్టుకుని మూడు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నామని, అలాగే మరో దొంగతనం కేసులో కుంచపు వెంకటేష్‌ను పట్టుకుని, ల్యాప్‌టాప్, వెండి బంగారు ఆభరణాలు స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని చిప్పకుర్తి గ్రామంలో బుధవారం 4వ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో బాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఇందులో భాగంగా కార్యక్రమానికి జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డా. నరేందర్ హాజరై పశువులకు సకాలంలో వేయించాల్సిన టీకాల గురించి రైతులకు వివరించారు. ప్రతి ఒక్క రైతు విధిగా గాలికుంటు వ్యాధి టీకాలు పశువులకు వేయించి పశువులను ప్రాణంతకమైన గాలి కుంటు వ్యాధి బారి నుండి రక్షించుకోవాలని కోరారు. వేసవి కాలంలో పశువులకు ఎళ్లవేళాల చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచి నీటిలో బెల్లం ఉప్పు కలిపి అందించడం వల్ల పశువులకు వడదెబ్బ తాకే అవకాశం ఉండదని తెలిపారు. ఈ టీకా కార్య క్రమం తర్వాత వచ్చే నెలలో సంకరజాతి ఆవు లకు థైలేరియా టీకాలు వేస్తామని అన్నారు. ం పశువైద్యధికారి డా. అనిల్ కుమార్, గుండి పశు



ఆరోగ్య ఉపకేంద్రం వెట ర్నరీ లైవేస్టాక్ ఆఫీసర్ ఎన్. గిరిధర్, రామడుగు పశు వైద్య కేంద్రం వెటర్నరీ అసిస్టెంట్ టి.శంకర్ పాల్గోన్నారు.

## ఎల్లమ్మ పట్నాలకు రావాలని మాజీ ఎంపికి అహ్వానం



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలో ఈనెల 17 నుండి 20 వరకు నిర్వహించే రేణుక పట్నాల మహోత్సవానికి హాజరు కావాలని మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు పలువురు గౌడ సంఘం నాయకులు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్యగౌడ్,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్ నాయకులు బొడిగె శ్రీనివాస్, బత్తిని సంపత్, బొడిగె వెంకటేష్‌గౌడ్, చేపూరి శ్రీనివాస్, పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గోన్నారు.

## పద్మశాలి కార్పోరేన్ ఏర్పాటుపై హర్షం

**చొప్పదండి ప్రభాతవార్త:**



మొదటిసారిగా పద్మశాలీల అభివృద్ధి కై పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ ప్రభుత్వానికి చొప్పదండి మండల పద్మశాలి సంఘం అద్యక్షులు మచ్చ రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం మా ఓట్లు దండుకున్నారని అన్నారు. మమ్ములను మా కులాన్ని పట్టించుకున్న పాపన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 90 రోజుల్లోనే మా పద్మశాలీలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మాజీవితాల్లో మార్పు కోసం మా పద్మశాలీలు ఎదుగుదల కోసం మాయొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**– ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప**

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర క్యాబినేట్ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం కేబినెట్ మంగళవారం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు తెలంగాణలో బిసి జనాభాలో అత్యధికంగా జనాభా కలిగిన సామాజిక వర్గం ముదిరాజులదని, ముదిరాజులు ఎన్నో దశాబ్ధాల నుండి పోరాటాలు చేస్తున్న గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. పార్టీలు మారుతున్నాయి, నాయకులు మారుతున్నారు ఈ సందర్భంగా యావత్ ముదిరాజుల తరపున సిఎం రేవంత్ రెడ్డికి, కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సహచార మంత్రివర్గానికి, కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండాలని ఎస్ఇ కి ఫిర్యాదు

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండడం లేదని వారు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వెదురుగట్ట మాజీ సర్పంచ్ పంతంగి ప్రభాకర్ గౌడ్ ఎస్ఇ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాత్రి సమయాలలో కరెంటు ఫిజు పోతే వేసేవారు కూడా ఉండడం లేదని రాత్రివేళల్లో విద్యుత్ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు ఉన్నాయని వారు కూడా నష్టపోవల్సి వస్తుందని తెలిపారు. లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్, జెఎల్ఎమ్, స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మత్స్యగిరీంద్ర స్వామి హుండీ లెక్కింపు



**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శ్రీ మత్స్య గిరింద్ర స్వామి హుండీ లెక్కింపు దేవాలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు లెక్కింపు నిర్వహించినట్లు దేవాలయం ఈవో కె. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈవో సుధాకర్ మాట్లాడుతూ... 2024 సంవత్సరం బ్రహ్మోత్సవాల నిర్వహణలో స్వామివారికి ఏర్పాటు చేసిన హుండీల ద్వారా భక్తుల నుండి వచ్చిన ఆదాయం 8 లక్షల 16వేల 415 రూపాయలు, వెండి, బంగారం, అమెరికన్ డాలర్ కూడా స్వామివారికి కానుకల రూపంలో వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు హుండీలను లెక్కించి పూర్తి ఆదాయాన్ని నివేదికలు తయారు చేసి ఉత్తర్వుల మేరకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో పవిత్రోత్సవాలకు అంకురార్పణ



**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 14 నుండి 16 వరకు జరిగే పవిత్రోత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని దేవతామూర్తులను పరిసరాలను సంప్రోక్షణ జరిపి దేవతామూర్తులను ప్రత్యేక వేదికపై ప్రతిష్టించేందుకు ఆలయ అర్చన ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రాబోయే హనుమాన్ జయంతి సందర్భంగా చేపట్టేందుకు మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు, అర్చకులు తెలిపారు.

# చొప్పదండి వార్త

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం



**రామడుగు ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో మండలంలోని వెదిర గ్రామంలో బస్టాండ్ వద్ద రెడ్డి సంఘాల ఆద్వర్యంలోబుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘాల ఐక్య వేదిక అద్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘాలు చేస్తున్న పోరాటాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటుగా క్యాబినెట్ మంత్రులు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుకు సహకరించి ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల శాఖ అద్యక్షులు దొడ్డ లచ్చిరెడ్డి, రెడ్డి సంఘం నాయకులు రాళ్లబండి శ్రీనివాస్ రెడ్డి, రాళ్లబండి సంతోష్ రెడ్డి, పూర్మాని శ్రీనివాస్ రెడ్డి, ఏరెడ్డి కొంరారెడ్డి, పన్యాల అశోక్ రెడ్డి లతో పాటు శ్రీ వినాయక రెడ్డి సంఘం, శ్రీ రాజరాజేశ్వర రెడ్డి సంఘం సభ్యులు పాల్గోన్నారు.

## దేవాలయానికి ఛత్రం అందజేత



**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని వెదిర గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన వంచ ఉపేందర్ రెడ్డి హైద్రాబాద్ ఆవిష్కార్ విద్యా సంస్థల డైరెక్టర్‌తోపాటుగా మిత్రబృందం సభ్యులు కళ్యాణ కార్యక్రమంలో ఉపయోగించే ఛత్రం (గొడుగు) ను రూపాయలు 15000 వెచ్చించి బుదవారం దేవాలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మెన్ చెన్నమనేని రాజేందర్ రావు, సభ్యులు దొడ్డ లచ్చిరెడ్డి, జితేందర్ రెడ్డి, మురళితోపాటు పలువురు పాల్గోన్నారు.

## సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో ఈజిఎస్ పనుల్లో భాగంగా పది లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు బుధవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మమాత పట్నాల ఉత్సవాల్లో గౌడ సంఘం సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు పాల్గోన్నారు.



## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:**

రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పోషం వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోల్పోతున్న రెడ్ల హక్కుల సాధనే లక్ష్యంగా రెడ్డి ఐక్యవేదిక అధ్వర్యంలో 2017లో నిర్వహించిన రెడ్ల మహాగర్జన బహిరంగ సభకు ముఖ్య అతిధిగా హాజరైన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అనాడు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మూడు నెలల్లోనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల రెడ్డి సంఘాల ఐక్యవేదిక తరుపున రేవంత్‌రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల అనుముల మండలం అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో బుధవారం హాలియాలోని ప్రధాన సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కెబినెట్ మంత్రులకు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డికి, సాగర్ ఎమ్మెల్యేకుందూరు జైవీర్‌రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేసి బాణాసంచా కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలుయాదగిరి, వీరమళ్ల కృష్ణయ్య, చీదళ్ల లింగయ్య, తెలపోలు శేఖర్, వెంపటి శ్రీనివాస్, కొందూరు గణేష్, మంచుకొండ వెంకటేశ్వర్లు, కొందూరు వెంకన్న, చిట్టిపోలు శ్రీనివాస్, కొత్తమాసు శ్రీను, బచ్చు వెంకన్న, కొందూరు శోభన్‌బాబు, బచ్చు సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో తిరుకళ్యాణం


**హాలియా, ప్రభాతవార్త. మార్చి 13:**



హాలియా సీతారామచంద్రస్వామి అలయంలో సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామివారి తిరుకళ్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి తలంబ్రాలు సమర్పించగా పూజారి వెంకటాచారి అధ్వర్యంలో తిరుకళ్యాణాన్ని భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, ప్రముఖులు కాకునూరి నారాయణగౌడ్, చిట్టిపోలు యాదగిరి, తెలపోలు శేఖర్, వీరమళ్ల కృష్ణయ్య, చీదళ్ల లింగయ్య, సుధాకర్‌రెడ్డి, రేపాల వెంకన్న, శ్రీనివాస్ గుప్తా, మంచుకొండ శ్రీనివాస్, సముద్రాల శ్రీను, మిట్టపల్లి శ్రీనివాస్, రామకృష్ణ, మహిళలు శోభారాణి, రాజేశ్వరీ, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**మోతె,13మార్చి,(ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రావికుంట తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరి పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌టి వెంకనన, ఉపాధ్యాయులు రవీందర్, నరేందర్, గ్రామ కార్యదర్శి నగేష్, అంగన్వాడీ టీచర్ లలిత,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీ యాత్రల మీద ఉన్న సోయి రైతాంగం మీద లేదు

....మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**నూతనకల్,13మార్చి,(ప్రభాతవార్త:**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎవంత్‌రెడ్డికి ఢిల్లీ యాత్రలమీద ఉన్న సోయి తెలంగాణ రైతాంగం మీద లేదని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 3లక్షన్నరల ఎకరాలు ఎండిపోతుంటే ఏ ఒక్క రోజు కూడా కరువుపై సమీక్షలు నిర్వహించడం లేదని, తెలంగాణ రైతాంగం మీద రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కెసిఆర్‌ను తిట్టడం తప్ప తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని,కెసిఆర్ అమలు చేసిన రైతుబంధు,నిరంతర విద్యుత్‌ను ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయలేదని,అవి వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసమే ప్రజలను మభ్య పెదుతున్నారని అన్నారు. అవినీతిపరుడైన తెలంగాణ రాష్ట్రాన్ని ,రైతాంగాన్ని ఆగం చేస్తున్నాడని ఇకనైనా ప్రజలు మేలుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంతోపాటు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండిపోతున్న వరి పొలాల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పీటిసి కందాల దమోదర్‌రెడ్డి, నూతనకల్,మద్దిరాల మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, ఎస్సీ రజాక్, నాయకులు బత్తుల సాయి,చూడి లింగారెడ్డి, శంకర్‌నాయక్, లింగరాజు, మల్లిఖార్జున్, విద్యాసాగర్, వెంకన్న, విజయ్,చీంగరబోయిన వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేర్చడమే ఇంపాక్ట్ పౌండేషన్ ధ్యేయం

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్



**నిడమనూరు, మార్చి 13, ప్రభాతవార్త:** విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేర్చడమే ఇంపాక్ట్ పౌండేషన్ ధ్యేయమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ అన్నారు. శనివారం నిడమనూరు మండలం తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ పౌండేషన్ అధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న చేతుల మీదుగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలని, దానికి చేరుకోవడానికి సమయపాలన పాటించడం ఎంతో అవసరమన్నారు. సమయపాలన పాటించకపోతే జీవితంలో ఉన్నత శిఖరాన్ని చేరుకోవడం కష్టమని వివరించారు. తరువాత పదో తరగతి పరీక్ష విధానము, పరీక్ష రాసేటప్పుడు పాటించాల్సిన మెళుకువలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త**



నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో బుధవారం పొలాల్లో అనుమానాస్పదంగా ఆరూరి శ్రీను(35) మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందిన ఆరూరి శ్రీను గత 9సంవత్సరాల క్రితం భవానితో వివాహమైంది. కొద్దిరోజులు హైదరాబాద్‌లో నివసించారు. భార్యభర్తల మధ్య విభేదాలు రాగా సుమారు 6నెలల క్రితం విడాకులు తీసుకున్నారు. శ్రీను ఇటీవల నేరేడుచర్ల వచ్చి జాన్‌పాడ్‌రోడ్డులో టీ స్టాల్ నిర్వహిస్తున్నాడు. మద్యా న్యానికి బానిసై తిరుగుతున్నాడని బుధవారం తెల్లవారుజామున ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలో మృతి చెంది ఉన్నాడని, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతుని పెదనాన్న కుమారుడు ఆరూరి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## స్వపరిపాలన దినోత్సవంలో స్వీయ అనుభవం పెంపొందుతుంది

**నేరేడుచర్లటౌన్ మార్చి 13 ప్రభాతవార్త**



పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ద్వారా స్వీయ అనుభవం పెంపొదుతుందని అంజలి స్కూల్ ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి, కరస్పాండెంట్ సుంకర క్రాంతి కుమార్‌లు అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని అంజలి స్కూల్‌లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు అనుభవం కోసమేస్వపరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తాము పోషించిన పాత్రలను నిజ జీవితంలో సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, కలెక్టర్‌గా, అది కారులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించి అలరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు రవీందర్‌రెడ్డి, నాగప్రసాద్, యాకూబ్, నాగరాజు, జనార్దన్, రాము, శ్రీనివాస్‌రెడ్డి, ఆదినారాయణ, సతీష్ పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్యలు చూస్తే కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి

-రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త:-** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వచ్చిన రోజు నుండి గ్రామాలలో త్రాగునీరు సమస్యలు చూస్తూ ఉంటే కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నారయి అని రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు అని బిఆర్ఎస్ పార్టీ వచ్చిన పాము లాంటిదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క ఎంపి సీటు కూడా రాదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీటి సమస్యలపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పెండింగ్ ప్రాజెక్ట్ లైనా దిండి, ఎస్ ఎల్ బి సిలను పూర్తి చేసి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదని బిఆర్ఎస్‌ను విమర్శించారు. వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకి ఆదేశాలు జారీచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్ర సంపాదన దోచుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది, చివరకు ఆ పార్టీలో ఆ నలుగురే మిగులుతారని అననఅనరు కామన్ సివిల్ కోడ్ ఎన్నికలకు ముందు మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఏకైక సెక్యూలర్ పార్టీ అని పేర్కొన్నారు. మైనారిటీలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటారని, కేంద్రంలో సంకీర్ణ కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలిపారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని అనుమతులు ఉన్నా అక్రమంగా ఇంటిని కూల్చివేశారు

– వ్యాపారి ఒల్లాల సత్యనారాయణ

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలో మార్కెట్ యార్డు సమీపాన ఉన్న తన స్వంత స్థలంలో అని ్న రకాల అనుమతులు తీసుకుని ఇంటి నిర్మాణం చేసుకుంటే అధికారులు అ క్రమ నిర్మాణమంటూ తన ఇంటిని కూల్చివేశారని వ్యాపారి ఒల్లాల సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను గత మూడుసంవత్సరాల క్రితం మున్సిపల్ కార్యాలయం నుండి అన్ని అనుమతులతో ఇంటి నిర్మాణం చేశానని ఆసమయంలో రెండు అంతస్థుల భవనం నిర్మాణం అనుమతి తీసుకుని నిర్మాణం చేశానని మూడో అంతస్థుకు అనుమతి కోసం ధరఖాస్తు చేసుకున్నానని మూడో అంతస్థుకోసం అనుమతి ఇవ్వలేదన్నారు. తనకున్న పరిస్థితుల నేపథ్యంలో మూడోఅంతస్థులు ఖాళీ స్లాబ్ నిర్మాణం చేయటం జరిగిందన్నారు. మూడు సంవత్సరాల తరువాత మున్సిపల్ అధికారులు తన ఇంటి నిర్మాణానికి అనుమతులు లేవని నోటీసులు ఇచ్చామని పేర్కొంటూ మున్సిపల్ అధికారుల తన ఇంటిపైకి



దౌర్జన్యంగా జెసిబిలు తీసుకవచ్చి ఇంటిని ధ్వంసం చేసి ఇంటిని సీజ్ చేశారని ఆయన పేర్కొన్నారు. తాను ఇంటి నిర్మాణ సమయంలో ఆర్‌అండ్‌బి అధికారుల సెట్‌బా ్యక్ నిబంధనలను కూడ పాటించా మన్నారు. తన ఇంటి నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులు తమ వద్ద ఉన్నాయని వాటిని అధికారులకు చూపించినను వారు పట్టించుకోకుండా తన ఇంటిని ధ్వంసం చేశారని ఆయన అన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఇంటి నిర్మాణం సమయంలో కొంతమంది తనను బెదిరించి లక్షల్లో డబు ్బలు వసూలు చేశారని ఆయన ఆరోపించారు.

## అక్రమ నిర్మాణం పేరుతో భవనాలు కూల్చటం అన్యాయం

– బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్‌లాల్

**మంథని - ప్రభాతవార్త;** మంథని మున్సిపాలిటి పరిధిలో అక్రమ నిర్మాణాల పేరుతో పలువురి ఇండ్లను మున్సిపల్ టాస్క్‌ఫోర్సు కమిటీ సభ్యులు కూల్చివేయటం అన్యాయని బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్‌లాల్ ఆరోపించారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మున్సిపల్ చైర్‌పర్స న్ హాయంలో అన్ని అనుమతులు తీసుకుని నిర్మాణం చేసుకున్న వారి ఇంటి నిర్మాణాలు నేడు అక్రమనిర్మాణాలు ఏవిధంగా అయ్యాయని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటి నిర్మాణం కల సాకారం అవుతందని భావిస్తే మంథని మున్సిపల్ పరిధిలో ఇంటి నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారని ఆయన అన్నారు. గత



పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏఒక్క ఇంటిని కూల్చి వేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్లు గర్రెపల్లి సత్యనారాయణ, కాయిత సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య, సుల్తాన్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు క్యాబినేట్ ఆమాదం తెలుపటం పట్ల మంథనిలో బుధవారం ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్థానిక గాంధీచౌక్‌లో తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు, సిఎం రేవంత్‌రెడి ్డ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినేట్ ఆమోదం తెలుపటం శుభపరిణామన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పేద ఆర్యవైశ్యులకు న్యాయం జురుగుతుందన్నారు. అదేవిధంగా మంథనిలో ఆర్యవైశ్యులందరు మంత్రి శ్రీధర్‌బాబు మద్దతుగా వెన్నుదన్నుగా నిలుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నల్మాసు ప్రభాకర్, ఒల్లాల సత్యనారాయణ, కొమురవెల్లి విజయకుమార్, యెల్లంకి వంశీ, కొమురవెల్లి శ్రీనివాస్, సుమన్, రేపాల ఉమాదేవి, రేపాల రమేష్, కేశెట్టి సురేష్, ఒల్లాల వెంకన్న, ఒల్లాల ఆశోక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి శ్రీధర్‌బాబు

– మంథని డివిజన్ మున్నూరు కాపు అధ్యక్షుడు కిరణ్

**మంథని రూరల్ - ప్రభాతవార్త;** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వందరోజుల లోపు మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు ఇచ్చిన మాట ప్రకారం వందరోజుల లోపు మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పార్వతి కిరణ్ అన్నారు. ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవటం పట్ల ఆయన మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న శ్రీధర్‌బాబుకు తాము ఎన్నికల సమయంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించగా రాష్ట్రంలో కా ంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే కచ్చితంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తమకు ఆనాడు హామి ఇచ్చాడని నేడు దానిని అమలు చేశారని ఆయన అన్నారు. మున్నూరు కాపుల చిరకాల కోరికను నెరవేర్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మున్నూరు కాపు కులస్థుల పక్షాన ఆయన కృతజ్ఞ తలు తెలిపారు.



## కనగర్తి జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో వీడ్కోలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని దాసరి పద్మ హన్మయ్య జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి వారికి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి పద్మ హన్మయ్య ఫౌండేషన్ చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ... 10వ తరగతిలో 10 జీపిఏ సాధించిన ప్రతి విద్యార్థికి ఒక లక్ష నగదు బహుమతి అందజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 16 కార్పొరేషన్లలో యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయటానికి రాష్ట ్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకోవటం పట్ల యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు మాదరబోయిన కిషన్ హర్షం వ్యక్తం చేశారు. యాదవ కుర్మ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయటంతో రాష్ట్రంలో వెనుకబడిన యాదవులు, కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అదేవిదంగా చదువుకున్న యాదవ కుర్మలు ఉపాధి కొరకు రుణాలు మంజూరు అవుతాయన్నారు. యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీదర్‌బాబుకు యాదవ కుర్మ కులస్థుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలి

– జిల్లా మహిళా సాధికారిత కోఆర్డినేటర్ అరుణ




**మంథని - ప్రభాతవార్త;** మహిళలు తమకున్న హక్కులపైన అవగాహన కల్గి ఉండాలని జిల్లా మహిళా సాధికారిత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. బుధవారం మంథని బాలకిల పాఠశాలలో జిల్లా మహిళా సాధికారిత ఆద్వర్యంలో మహిళా సాదికారితపై విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ బాలికల ఉన్నత చదువులకు ఆటంకం కల్గించే విధంగా బాల్య వివాహాలు చేయటం చట్టరీతా ్య నేరమన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించే హక్కులపైన అవగాహన కల్గి ఉండాలన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చట్టాలు టోల్‌ఫ్రీ నంబర్లు బాల్యవివాహాల నిరొదక చర్యలు బాలికల ఉన్నత విద్యకు అందిస్తున్న కార క్రమాల గురించి ఆమె వివరించారు. పిల్లలోని నైపుణ్యతను బయటికి తీసుకరావటానికి మహిళా చట్టాలపైన అవగాహన కలి ్పస్తూ మంథని పోలీసుస్టేషన్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుమలత, ఎస్సై వెంకటకిష్ణ, షీటీం ఎస్సై రాజేంద్రప్రసాద్, డాక్టర్ శివాణి, ఆశావర్కర్లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నాగంపేటలో గృహజ్యోతి పధకం ప్రారంభం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పధకాన్ని బుధవారం ప్రారంభించారు. ఇంటింటా జీరో బిల్లులు అందచేశారు. గృహజ్యోతి పధకాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగభూషణం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించగా కార్యక్రమంలో విద్యుత్ సిబ్బందితో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు వత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

(త్రిపురారం,13మార్చి),ప్రభాతవార్త:



పదవతరగతి విద్యార్థులు ఈ నెల 18 నుండి జరుగనున్న వార్షిక పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి, ఆంధోళకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నాయిపాలెంలో ధర్మరక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పెన్నులు,ప్యాడ్‌లు పంపిణి సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నవీన్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ విద్యార్థులు తాము విద్యాసంవత్సరం మొత్తం చదివిన అన్ని సబ్జెక్టుల్లోని అన్ని అంశాలను పరీక్షల రూపంలో రాజి మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు,ఉపాద్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు ,టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండ లింగయ్య,ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి కృష్ణ,సభ్యులు కొంచెం వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి..ఉన్నతస్థాయికి ఎదగాలి

### మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్



మిర్యాలగూడ,మార్చి 13 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని బంగారుగడ్డ ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ ఎ.శరత్ఐఎఎస్, బ్రదర్స్ జనమైత్రిఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీప్ అధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులు, ఐస్‌మ్యాట్‌లు ఎస్ఐ శ్రీనునాయక్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి అందోళన చెందకుండా నిర్బయంగా పరీక్షలు రాయాలని, పరీక్ష సెంటర్‌కు అర్ధగంట ముందే చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫర్జానామోయిస్, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయురాలు వీరరాఘవులు, ఇందుమని, ఎల్లమ్మ,రజని, సుకుమారి, విజయలక్ష్మి, షమీంఅక్తర్, వెంకటయ్య, కేరళిస్కూల్ కరస్పాండెంట్ అహ్మద్, అమీర్‌అలీ, పొగుల సందీప్, యాదగిరి, సాయిషాహీర్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐగా నరేష్

మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త



మిర్యాలగూడ గ్రామీణ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా కే.నరేష్ బదిలీపై రానున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన భూపతి సతీష్‌వర్మ నల్లగొండ విఆర్‌కు వెళ్లగా అయన స్థానంలో మాడ్గులపల్లి ఎస్ఐగా పనిచేస్తున్న నరేష్ బదిలీపై రానున్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

కొండమల్లేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోల్‌ముతండల్‌పహాడ్ గ్రామపంచాయతీ హర్యతండాలో బుధవారం శ్రీ వెంకటేశ్వర సా ్వమి కళ్యాణంను గ్రామ పెద్దలు వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి సొంత ఖర్చులతో చేయించిన మకరతోరణంను ఆ తండాకు చెందిన రమావత్ లచ్చిరాంకవిత దంపతులు స్వామి వారికి సమర్పించారు. ప్రతి సంవత్సరం ఈ కళ్యాణంను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని లచ్చిరాం అన్నారు. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులకు దేవేందర్ ఉషా దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోల్‌ముంతల్‌పహాడ్ మాజీ ఎంపీటీసీ మాడ్గుల లక్ష్మీయాదగిరి, ఇరిగేషన్ డీఈ రూప్‌సింగ్, డా.రవీందర్‌నాయక్,బావోజీ లచ్చిరాం, విజయ్, సిద్దు, బాలునాయక్, పాండు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై భార్యను హత్యచేసిన కేసులో నిందితుడుకి జీవితఖైదు జరిమానా

కొండమల్లేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:



మద్యానికి బానిసై భార్యను హత్య చేసిన కేసులో భర్తకు ఫ్యామిలీ కోర్టు కం థర్డ్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జీ నల్లగొండ దుర్గప్రసాద్ జీవిత ఖైదు, రూ.5వేల జరివ ాన చెల్లించడంలో విఫల మైతే ఆరు నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. వి వరాల్లోకి వెళ్లితే కొండమల్లేపల్లి మండల హర్యతండాకు చెందిన నేనావత్ తౌర్య రెండవ కూతురు విజయను పెద్దవూర మండలం చింతపల్లి తండాకు చెందిన జటావత్ శ్రీనుకి 2009 సంవత్సరంలో వివాహం జరపగా వీరికి వివాహ జీవితం కొంతకాలం సాఫీగా జరిగి ఒక కుమారుడు కలిగాడు. అనంతరం కొంతకాలం తరువాత జటావత్ శ్రీను మద్యాని కి బానిసై ఏమి పనిచేయకుండా తిరుగుతూ తరుచూ గొడవ పడుతుండగా భార్య విజయ భరించలేక తన తల్లి గారి ఇంటి వద్దకు వెళ్లి జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలో పలు మార్లు పంచాయతీ పెట్టిన శ్రీను వైఖరిలో మార్పు రాలేదు. ఫలిత లేకపోవడంతో విజయ తల్లిగారి ఇంటి వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలో శ్రీనుకు తన భార్య విజయపైన కక్ష్య పెంచుకని తేది 31.10.2021 రోజున హర్యతండాలో వ్యవసాయ క్షేత్రం వద్ద పనికి వెళ్లిన క్రమంలో విజయను భర్త శ్రీను విచక్షణ రహితంగా పదునైన ఆయుధంతో నరికి చంపాడు. తేదీ 1.11.2021 రోజున తన తండ్రి నేనావత్ తౌర్య కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదే మేరకు నిందితునిపకై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడికి జీవిత ఖైదు, జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో సరియైన ఆధారాలు సేకరించి కోర్టుకు అందజేసి నిందితుడికి శిక్షపడే విధంగా చేసిన అప్పటి ఇన్వస్టిగేషన్ ఆఫీసర్ రవీందర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీఐ దనుంజయ, ఎస్‌హెచ్‌వో రామూర్తి, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎపీపీ జవహర్‌లాల్, సీడీవో ఆర్.జగన్, సీహెచ్. ప్రవీణ్‌కుమార్, లైసెనింగ్ ఆఫీసర్, హెడ్‌కానిస్టేబుల్ పి.నరేందర్, మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## బస్తీ దవాఖానాకు నూతన డాక్టర్ నియామకం



రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలోని 11వ వార్డుల్లో గత బస్తీ దవాఖానలో గత కొద్ది రోజులుగా డాక్టర్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి గత ఆదివారం నుండి బస్తీ దవాఖానకు నూతనంగా డాక్టర్ సమీర్‌ను నియమించారు. ఆస్పత్రికి వచ్చిన డాక్టర్ సమీర్‌ను కౌన్సిలర్ మ్యాకల అనురాధరమేష్ ఘనంగనా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ వసంత, సహాయకురాలు నవ్య, నాయకులు మ్యాకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కెటాయించాలి



తుంగతుర్తి, మార్చి 13 ప్రభాతవార్త:

ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కెటాయించాలని మండలాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,, జిల్లా ఉపాధ్యాక్షులు ఓరుగంటి సత్యనారాయణలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్ ్స పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీద కుటుంబాలను కార్పొరేషన్ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్తులో కార్పొరేషన్ నిధులతో ఉపాధి, వైద్యం, విద్య సదుపాయాలు ఎక్కువగా అవకాశాలు పేదలకు చేకూరునట్లు తెలిపారు. అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, అధికార ప్రతినిధి కాల్వల సుజాతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాసెట్టి వెంకన్న, భువన కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఈగ లక్ష్మయ్య, బండారు నాగన్న, బండారు వినయ్, మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళభిక్షం, ఉపాధ్యాక్షులు తల్లాడ కేదారి, తల్లాడ శ్రీహరి, తల్లాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు సన్మానం



శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా ఉద్యోగ సిబ్బందిని హెల్త్ అసిస్టెంట్‌లు మోలుగురి భాస్కర్, ఎర్ర వెంకట నారాయణలు ఘనంగా సన్మానించారు. అనంతరం హాస్పిటల్‌లో ఉన్న మహిళా పేషెంట్‌ను కూడా వారు సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

# భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భూసేకరణ పనులు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష తెలిపారు.బుధవారం రోజున కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జగిత్యాల జిల్లాలో జాతీయ రహదారి నెంబర్ 63,రాష్ట్ర రహదారి 563 నిర్మాణ పనులకు భూసేకరణ పనులు నిర్దిష్ట సమయానికి సేకరణ జరగాలని సంబంధిత మండల అధికారులను ఆదేశించారు.గతంలో సేకరించవలసిన భూములతో పాటు కొత్తగా ప్రతిపాదించిన భూముల సేకరణ కూడా తొందరగా చేపట్టాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాంబాబు,ఆర్డీవో మధుసూదన్,భూ కొలతల సహాయ సంచాలకులు వెంకట్‌రెడ్డి,తహశీల్దార్లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పలు గ్రామాలను సందర్శించిన డిపిఓ ఆశాలత



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని కొమిరె, లంబాడితండా గ్రామ పంచాయతీ కార్యాలయాలను బుధవారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్, స్మశాన వాటికలు క్షేత్రస్థాయిలో వాటి ఉపయోగం తీరును పర్యవేక్షించారు. అనంతరం పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో అబ్దుల్ వాజీద్, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్య తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పోలీసులకు సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వివిధ కేసులకు సంబంధించిన వాహనాలను పరిశీలించి స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్‌లోని పరిశుభ్రతను,రికార్డులను భద్రపరిచే విధానాన్ని,స్టేషన్ రిసెప్షన్‌లో ఫిర్యాదుదారుల పట్ల వ్యవహరించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.లాక్ అప్ రూమ్,5ఎస్ అమలు తీరును,సిబ్బంది వివరాలు, వారి విధులు,బ్లూకోల్ట్స్,పెట్రో కార్స్ నిర్వహించే విధులు,బిట్స్, పెట్రోలింగ్, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.



గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతో పాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి,ఎస్సై చిర్ర సతీష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగ అవకాశాలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల నందు ప్రభుత్వ ఉత్తర్వు నెం.98, తేది 11-03-2024 ప్రకారం ఒప్పంద ప్రాతిపదికన (కాంట్రాక్టు) గౌరవ వేతనం పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఒప్పంద ప్రాతిపదికన (కాంట్రాక్టు) గౌరవ వేతనం పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖాళీల వివరాలు : ప్రొఫెసర్స్ 8,హానరోరియం 1,90,000/-,అసోసియేషన్ ప్రొఫెసర్స్ 36,హానరోరియం 1,50,000/-,అసిస్టెంట్ ప్రొఫెసర్స్ 12,హానరోరియం 92,575/- ట్యూటర్స్ 26 హానరోరియం 55,000/- ఇట్టి పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు కులం,నివాసం,ధృవీకరణ పత్రాలు,ఇతర ధృవీకరణ పత్రాలు ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో 16/03/2024 ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల జగిత్యాలలో హాజరు కావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌ను చూడగలరని కలెక్టర్ పేర్కొన్నారు.

# బాబ్లీ కేసులో బిలోలి సెషన్ కోర్టుకు హాజరైన ఎమ్మెల్యేలు

**- గంగుల కమలాకర్, ప్రకాష్ గౌడ్, చింతకుంట విజయ రమణరావు**

**- ఉత్తర తెలంగాణ ఎడారిగా మారితే చూస్తూ ఉండలేకపోయాం**

**- న్యాయస్థానం తీర్పును గౌరవిస్తాం - ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత రైతుల భూముల ఎడారిగా మారుతుంటే చూస్తూ ఉండలేక ఆనాడు బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టి ఆందోళనలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం మహారాష్ట్రలోని బిలోలి సేషన్ కోర్టులో బాబ్లీ కేసు విషయంపై విచారణకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరహణరావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు హన్మంతు షిండే, కె.ఎస్.రత్నం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని వివాదాస్పద బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆనాడు ధర్నా చేసేందుకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబుతో పాటు మరో 14 మంది ఆందోళనలో పాల్గొనడం జరిగిందని, అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం తమపై లాఠీ చార్జి చేయడంతో పాటు నాన్ బెయిలేబుల్ కేసులు పెట్టిందని అన్నారు. తెలంగాణకు వర ప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండా బాబ్లీపై నిర్మిస్తున్నా అక్రమ




ప్రాజెక్టులకు నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టడం జరిగిందని అన్నారు. ఆనాడు అక్రమంగా లాఠీఛార్జ్ చేసి తీవ్రంగా గాయ పరిచారని, శ్రీరాంసాగర్‌పైన ఆధారపడి ఉన్న లోయర్ మానేర్ డ్యాం మిడ్ మానేరు ప్రాజెక్టులకు నీరు రాకుండా అప్పటి సమైక్య పాలకులు అడ్డుపడ్డారని అన్నారు. తమకు న్యాయస్థానాల మీద పూర్తిగా గౌరవం ఉందని, నేడు బిలోలి సేషన్ కోర్టుకు హాజరు కావడం జరిగిందని వెల్లడించారు.

# భారతదేశ ప్రజలే నా కుటుంబం

**- అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయం - పీఎం సూరజ్ పోర్టల్**

**- ప్రారంభంలో ప్రధాని నరేంద్ర మోడీ**

**- కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్, ప్రభాతవార్త:** భారతదేశ ప్రజలే తన కుటుంబమని, అణగారిన వర్గాల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సీఎం సూరజ్ పోర్టల్‌ను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు తిలకించారు. పీఎం సూరజ్ పోర్టల్ ప్రారంభించిన అనంతరం వివిధ రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన వారితో ప్రధాని మాట్లాడారు. అంతకుముందు మీ కుటుంబ పరిస్థితి, పథకాల అమలుతో అభివృద్ధి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో ఉన్న పేదలే తన కుటుంబమని, వారి సంక్షేమమే ధ్యేయమన్నారు. అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళుతున్నదని పేర్కొన్నారు. ఒకే సంవత్సరంలో 30 కోట్ల మరుగుదొడ్లను నిర్మించి రికార్డు సృష్టించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఉజ్వల పథకం కింద 30 కోట్ల మందికి ఫ్రీ గ్యాసన సిలిండర్లు అందించామని చెప్పారు. నాలుగు కోట్ల మందికి పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు నిర్మించి ఇచ్చామని చెప్పార. రాబోయే రోజుల్లో కూడా పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రధాని పేర్కొన్నారు.

**- కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడారు. అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పీఎం సూరజ్ పోర్టల్‌ను ప్రారంభించారని పేర్కొన్నారు. పేదలను షాపు ఓనర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, పేదల సంక్షేమమే ప్రధాని లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులను ఎంపీ, జిల్లా కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా పలు పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పారిశుధ్య కార్మికులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సెంట్రల్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ డిప్యూటీ సెక్రటరీ విజయ్‌కుమార్, టీజీఎం జీఎం డి.రమేష్, ఎంబీసీ సీఈఓ అలోక్ కుమార్, యూబీఐ డిజీఎం అపర్ణ రెడ్డి, ఎల్డిఎం ఆంజనేయులు, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి సుజాత, సంక్షేమ అధికారి సరస్వతి, యూనిసెఫ్ ప్రాజెక్టు సమన్వయకర్త కిషన్ స్వామి, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.